మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :311 ఎడిటర్: గొడిశాల సోమయ్య శుక్రవారం 11-04-2025 పేజీలు :8 వెల : 3 రూ



**విలేకరులు కావలెను**

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066


## బీజేపీకి రేవంత్ సహకారం.



హైదరాబాద్, ఏప్రిల్ 10: నిజామాబాద్ బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ సంచలన కామెంట్స్ చేశారు. తెలంగాణలో బీజేపీ అధికారం రావడం అనేది తమ పార్టీ నేతల చేతుల్లోనే ఉందన్న ఆయన.. దీనికి రేవంత్ రెడ్డి సహకారం కూడా ఉంటుందని వ్యాఖ్యానించారు. గురువారం నాడు మీడియాతో మాట్లాడిన ఎంపీ అరవింద్.. తెలంగాణ రాజకీయాలను చూస్తే తన చిన్నప్పుడు స్కూల్‌లో చదువుకున్న పాఠం గుర్తుకు వస్తోందన్నారు. రేవంత్ రెడ్డి పద్ధతి, పనితీరు ఇన్‌స్టిట్యూషన్స్ ఆర్ నాట్ కరప్ట్ ఇండివిజువల్స్ కరప్ట్ అన్న విధంగా ఉందంటూ విమర్శలు గుప్పించారు. ఈ సూత్రం సీఎం రేవంత్ రెడ్డికి, తెలంగాణ బీజేపీకి సరిగ్గా వర్తిస్తుందన్నారు తెలంగాణలో బీజేపీని అడ్డుకోవడం నీ వల్ల కాదు కదా.. నీ బాస్ రాహుల్ గాంధీ వల్ల కూడా కాదంటూ సీఎ రేవంత్ రెడ్డికి ఎంపీ అరవింద్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణలో బీజేపీని అడుగు పెట్టనివ్వము అన్నంత ఈజీగా కాదన్నారు. తన రెండు అడుగులు చాలు.. తెలంగాణలో బీజేపీ ఉందని చెప్పడానికి అని వ్యాఖ్యానించారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాడమనే అంశం తమ పార్టీ నేతల

2లో

## తెలంగాణ రాష్ట్రానికి భారీ హెచ్చరిక

హైదరాబాద్, ఏప్రిల్ 10: తెలంగాణకు భూకంప హెచ్చరిక భయాందోళనకు గురిచేస్తోంది. రామగుండంలో భూకంపం వచ్చే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. భూకంప తీవ్రత గట్టిగా ఉంటుందని చెబుతున్నారు. ఆ భూకంప తీవ్రత హైదరాబాద్, అలాగే అమరావతి వరకు కూడా ఉంటుందని అంటున్నారు. తెలంగాణకు భూకంపం వచ్చే అవకాశం ఉందని ఎర్త్‌క్వేక్ రీసర్చ్ అండ్ అనాలసిస్ అనే సంస్థ స్పష్టం చేసింది. తమ పరిశోధనల ఆధారంగా తెలంగాణలో రామగుండం సమీపంలో భారీ భూకంపం సంభవించి అవకాశం ఉందని.. ఆ ప్రకంపనలు హైదరాబాద్, వరంగల్, అమరావతి వరకు చేరే అవకాశం ఉందని అందులో పేర్కొంది. అయితే ఎర్త్‌క్వేక్ రీసర్చ్ అండ్ అనాలసిస్ సంస్థ భూకంపం సూచనలను ఎవరూ కూడా ధృవీకరించని పరిస్థితి. ప్రభుత్వ వర్గాలు గానీ, శాస్త్రీయ సంస్థలు ఎవరూ ధృవీకరించడం లేదు. భూకంపాలను కచ్చితంగా ముందస్తుగా అంచనా వేయడం ప్రస్తుతం శాస్త్రీయంగా సాధ్యం కాదని, ఇలాంటి సూచనలు తరచుగా నిర్ధారణకు నోచుకోవని అధికారులు చెబుతున్న మాట. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు పెసిఫిక్ జోన్ రెండు, మూడులో ఉన్నాయి. ఇవి తక్కువ నుంచి మోస్తారు భూకంప ప్రమాదాన్ని మాత్రమే సూచిస్తాయి. గతంలో ఈ ప్రాంతంలో కొన్ని చిన్న చిన్న భూకంపాలు సంభవించాయి. అవి ఏమాత్రం నష్టం కలిగించలేదు.

## యంగ్ ఇండియానే నా బ్రాండ్

### ఇది రికార్డు సృష్టిస్తుంది





యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌ను రాష్ట్రానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇప్పటి వరకూ రాష్ట్రాన్ని పాలించిన ప్రతి సీఎంకు ఓ బ్రాండ్ ఉంది. తాను కూడా ఓ బ్రాండ్ క్రియేట్ చేశానకుంటున్నానని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. తరగతి గదులు బలంగా ఉంటేనే దేశానికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. ఏటా లక్షమందికి పైగా విద్యార్థులు తెలంగాణలో బీటెక్ పూర్తి చేస్తున్నారు. కానీ వారిలో నాణ్యత ఎంతంటే.. ఎవరి దగ్గరా సమాధానం లేదన్నారు. విద్యార్థుల్లో స్కిల్స్ పెంచేందుకే యంగ్ ఇండియా స్కూల్స్ నిర్మిస్తున్నామన్నారు.యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ప్రతీ పోలీస్ సిబ్బందికి ఇది అత్యంత ముఖ్యమైనదనిచ తమ ఎన్నికల మేనిఫెస్టోలోనే ఈ స్కూల్ ఏర్పాటును చేర్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఆనాడు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ సారథ్యంలో దేశంలో యూనివర్సిటీలకు పునాదులు పడినట్టు సీఎం చెప్పారు. నెహ్రూ దార్శనికతతోనే భారత్ గ్లోబల్ స్థాయిలో ఎదిగిందని తెలిపారు. దేశ చరిత్రలో ఎంతో మంది ముఖ్యమంత్రులు, ప్రధానులు వచ్చినా.. వారిలో కొంతమంది తీసుకున్న నిర్ణయాలే చరిత్రను మలుపు తిప్పాయన్నారు.

ప్రతి ముఖ్యమంత్రికి ఒక ప్రత్యేకమైన బ్రాండ్ ఉందని సీఎం చెప్పారు. ఎన్టీఆర్ రూ.2 బియ్యం ద్వారా పేదల మనసుల్లో నిలిచిపోయారని, హైదరాబాద్‌లో ఐటీ అభివృద్ధితో చంద్రబాబు నాయుడు తనదైన గుర్తింపు తెచ్చుకున్నారని, వైఎస్ రైతు బాంధవుడిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. అలాగే తాను "యంగ్ ఇండియా" అనే బ్రాండ్‌ను రూపొందించినట్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు.

మహాత్మా గాంధీ స్ఫూర్తితో యంగ్ ఇండియా బ్రాండ్‌ను తెలంగాణలో స్థాపించామని సీఎం రేవంత్ చెప్పారు. దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే తయారవుతుందని అభిప్రాయపడ్డారు.

2లో

## పెట్రోల్, గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలి



హైదరాబాద్, ఏప్రిల్ పెట్రోల్, గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని, కేంద్ర ఎక్సైజ్ సుంకాలను తగ్గించి అంతర్జాతీయ పరిస్థితులకు అనుగుణంగా పారదర్శక ధరల విధానం అమలు చేయాలని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీపసింగ్ పూరీకి ఆయన లేఖ రాశారు. క్రూడ్ ఆయిల్ ధరలు 100డాలర్లు దాటినప్పుడు కూడా ఇప్పటితో పోలిస్తే దేశంలో ఇంధన ధరలు తక్కువగా ఉన్నాయని, ఇప్పుడు క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గినా... ప్రజలపై భారం మోపడం దేనికి సంకేతమని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో ధరలు స్థిరంగా ఉంచి, ఓట్ల పండగ ముగియగానే పెంచడం ప్రజల్ని వంచించడమేనని పేర్కొన్నారు. మోదీ సర్కారు ఆర్థిక దోపిడీకి పాల్పడుతూ రాష్ట్రాల హక్కులను కబళిస్తోందని, పన్నుల్లో రావాల్సిన న్యాయమైన వాటాను ఇవ్వకుండా సమాఖ్య వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తోందని మండిపడ్డారు. దేశ ఆర్థికవ్యవస్థ పురోగతికి సహకరిస్తున్న తెలంగాణ సహా అనేక రాష్ట్రాలు నిధుల కొరతతో అల్లాడుతుంటే.. సుంకాల వసూళ్లతో కేంద్రం పెత్తనం చెలాయించడం అభ్యంతరకరమన్నారు. సుంకాలు, ఆదాయ వాటా వివరాలతో శ్వేతపత్రం విడుదల చేయాలని సూచించారు.

## మేము చైనీయులం ఎవరికీ తలొగ్గం: మావో నింగ్



అమెరికా అధ్యక్షుడు ట్రంప్ టారిఫ్ దెబ్బకు కెనడా మినహా ప్రపంచదేశాలన్నీ కిక్కురుమనకుండా కూర్చొంటే, డ్రాగన్ కంట్రీ చైనా మాత్రం అడుగడుగునా అమెరికాకు ఎదురు నిలబడుతోంది. నువ్వెంతంటే నువ్వెంత అనేలా ముందుకు సాగుతోంది. అమెరికా టారిఫ్స్ వేస్తే తాము కూడా దెబ్బకు దెబ్బ కొడతామనేలా సై అంటే సై అంటోంది. తాజాగా చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి మావో నింగ్ మరింత ముందుకెళ్లి "మేము చైనీయులం ఎవరికీ తలొగ్గం" అంటూ ముందుకొచ్చింది.

మావో నింగ్ తన ఎక్స్ ఖాతాలో అమెరికాకి ధీటుగా ఒక పోస్ట్ పెట్టారు. ఇదిప్పుడు యావత్ ప్రపంచాన్ని ఆకర్షిస్తోంది. చైనా, అమెరికా మధ్య సుంకాల యుద్ధం ఒక పక్క కొనసాగుతుంటే, మావో నింగ్ విప్లవాత్మక ప్రకటన చేశారు. "చైనా రెచ్చగొట్టే చర్యలకు భయపడదు.. అది వెనక్కి తగ్గదు" అని అన్నారు. అంతేకాదు, 1953లో అమెరికాతో యుద్ధంలో ఉన్న చైనా మాజీ నాయకుడు మావో జెడాంగ్ వీడియోను మావో నింగ్ షేర్ చేశారు.

2లో

## తహవ్వుర్ రాణా అప్పగింత ప్రక్రియ మా హయాంలోనే మొదలైంది : చిదంబరం



న్యూఢిల్లీ: ముంబై ఉగ్ర దాడుల కీలక నిందితుడు తహవ్వుర్ రాణా ను తీసుకురావడం భారత దౌత్యవిధానం సాధించిన విజయంగా ప్రశంసలు కురుస్తున్నాయి. దీనిపై కాంగ్రెస్ పార్టీ తాజాగా స్పందించింది. యూపీఏ ప్రభుత్వం హయాంలోనే వ్యూహాత్మక దౌత్య విధానం ప్రారంభించామని, ఇప్పుడు దాని ప్రయోజనాలు కనిపిస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పి.చిదంబరం అన్నారు. మోదీ ప్రభుత్వం క్రెడిట్ తీసుకోవాలని ప్రయత్నిస్తోందని విమర్శించారు. "2025 ఫిబ్రవరిలో ప్రధానమంత్రి మోదీ, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఒక సంయుక్త ప్రకటనలో ఈ క్రెడిట్ దక్కించుకునే ప్రయత్నం చేశారు. అయితే ఈ క్రెడిట్ అంతా యూపీఏ హయాంలో మేము తీసుకున్న వ్యూహాత్మాక దౌత్య విధానాలకే దక్కుతుంది. లష్కరే తొయిబా, ఐఎస్ఐతో రాణా సమన్వయం నెరుపుతున్నట్టు చాలా ఏళ్ల క్రితమే మేము గుర్తించా. ఎట్టకేలకు 2025 ఏప్రిల్ 8న రాణాను భారత అధికారులకు యూఎస్ అధికారులు అప్పగించారు. ఏప్రిల్ 10న రాణాను భారత్‌కు తీసుకువచ్చారు" అని చిదంబరం చెప్పారు. అప్పగింత ప్రక్రియను ప్రారంభించినది ప్రధానమంత్రి మోదీ కాదని, యూపీఏ (2004-2014) హయాంలో అనుసరించిన నిలకడైన వ్యూహాత్మక దౌత్యమే ఇప్పుడు ప్రయోజనాలను పొందుతోందని అన్నారు. దౌత్యం, చట్ట అమలు సంస్థలప పనితీరు, అంతర్జాతీయ సహకారం, చిత్తశుద్ధితో ప్రయత్నం చేయడం వల్లే ఇది సాధ్యమైందని, ఛాతీ చరుచుకోవడం వల్ల కాదని అన్నారు.

## హైకోర్టు తీర్పును సమర్థించిన సుప్రీం

హైదరాబాద్, ఏప్రిల్ 10: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 15,644 పోలీస్ కానిస్టేబుళ్ల నియామకం కోసం 2022 ఏప్రిల్ 25న నోటిఫికేషన్ జారీ చేసిన సంగతి తెలిసిందే. అయితే ఇందుకు సంబంధించిన కేసులో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ తెలంగాణ స్టేట్‌లెవెల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై తాజాగా విచారణ జరిపిన అత్యున్నత ధర్మాసనం రాష్ట్ర హైకోర్టు తీర్పును సమర్థిస్తూ తీర్పులు వెలువరించింది. ఈ మేరకు బుధవారం విచారణ జరపగా జస్టిస్ పీఎస్ నరసింహా, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చిలతో

2లో




## మమతా బెనర్జీకి కోర్టు ధిక్కార నోటీసు..

కోల్‌కతా: పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ చిక్కుల్లో పడ్డారు. రాష్ట్ర స్కూల్ సర్వీస్ కమిషన్ (%ూాజ%) రిక్రూట్‌మెంట్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును బహిరంగంగా విమర్శించడంపై ఆమెకు కోర్టు ధిక్కార నోటీసు జారీ అయింది. స్వచ్ఛంద సంస్థ 'ఆత్మదీప్' తరఫున న్యాయవాది సిద్ధార్థ్ దత్తా ఈ నోటీసులు

2లో

2 నమస్తే హైదరాబాద్ శుక్రవారం ఏప్రిల్ 11-2025

# నా బ్రాండే యంగ్ ఇండియా.. ఇది రికార్డు సృష్టిస్తుంది:

అందుకే ఎడ్యుకేషన్, ఎంప్లాయిమెంట్‌ను ప్రభుత్వ బ్రాండ్‌లుగా తీసుకున్నామని చెప్పారు. నిరుద్యోగ యువతకు శిక్షణ కోసం యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు. ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రాను యూనివర్సిటీ చైర్‌పర్సన్‌గా నియమించామని తెలిపారు. ఈ యూనివర్సిటీకి చేరిన ప్రతీ విద్యార్థికి ఉద్యోగ భద్రత కల్పించాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నట్టు చెప్పారు. వచ్చే ఒలింపిక్స్ లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని, యంగ్ ఇండియా అకాడమీని ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టుతున్నట్టు తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో 25 ఎకరాల విస్తీర్ణంలో రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని సీఎం రేవంత్ తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడాన్ని దృష్టిలో ఉంచుకుని, ప్రాథమిక స్థాయిలో మార్పులు తీసుకొస్తున్నట్టు చెప్పారు. ఒకటో తరగతి నుంచే స్టార్టయ్యే స్కూల్స్‌కి బదులు ప్రీ-స్కూల్ విధానాన్ని ప్రవేశపెట్టాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పోలీస్ స్కూల్‌ను సైనిక్ స్కూల్ స్థాయిలో తీర్చిదిద్దాలని సీఎం రేవంత్ సూచించారు. ఇందుకోసం అవసరమైన నిధులు ప్రభుత్వం ఇచ్చేందుకు సిద్ధంగా ఉందన్నారు. రూ.100 కోట్ల కార్పస్ ఫండ్ ఏర్పాటుపై ప్రతిపాదన చేశారని చెప్పారు. ప్రైవేట్ కంపెనీలు సామాజిక బాధ్యతగా స్కూల్‌కు ఆర్థిక సహాయం అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ పిలుపునిచ్చారు.

# బీజేపీకి రేవంత్ సహకారం.

చేతిలోనే ఉందన్న ఎంపీ.. ఇందుకు రేవంత్ రెడ్డి సహకారం కూడా ఉంటుందని వ్యాఖ్యానించారు. కేటీఆర్‌కు ఉన్న దమ్ము ధైర్యం నీకు లేదా అంటూ సీఎం రేవంత్ రెడ్డిని ఎంపీ ప్రశ్నించారు. నిన్ను జైల్లో వేసిన వారిని ఎందుకు జైలుకు పంపలేకపోతున్నావ్ అంటూ సీఎం రేవంత్ రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు ముఖ్యమంత్రికి రోషం, పౌరుషం లేదంటూ ఘాటైన వ్యాఖ్యలు చేశారు. ఇదే సమయంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పైనా ఎంపీ అరవింద్ విరుచుకుపడ్డారు. కేటీఆర్ ఓ బచ్చా అని.. అతను ఏం మాట్లాడుతాడో అతనికే తెలియదని వ్యాఖ్యానించారు. హెచ్‌సీయూ భూములన కబ్జా చేసిన బీజేపీ ఎంపీ ఎవరో దమ్ముంటే బయటపెట్టాలని కేటీఆర్‌కు ఎంపీ ధర్మపురి అరవింద్ సవాల్ విసిరారు. రేవంత్ రెడ్డి.. కేసీఆర్ కంటే అత్యంత ప్రమాదకారి అని.. హైదరాబాద్‌ను బేస్‌మెంట్‌త సహా కూల్చివేయడం ఖాయం అని వ్యాఖ్యానించారు.

## మమతా బెనర్జీకి కోర్టు ధిక్కార నోటీసు..

జారీ చేశారు. ఎస్ఎస్‌సీ రిక్రూట్‌మెంట్‌లో అవకతవకలు జరిగాయంటూ 26,000 మంది టీచర్ల నియామకాలను రద్దు చేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పును ఏప్రిల్ 3న సుప్రీంకోర్టు సమర్థించింది. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఏప్రిల్ 8న బహిరంగంగా మమతాబెనర్జీ తప్పుపట్టడం అత్యున్నత న్యాయస్థానానికి ఉన్న అథారిటీని బలహీనపరచడమేనంటూ ఆమెకు పంపిన నోటీసులో స్వచ్ఛంద సంస్థ పేర్కొంది. సుప్రీంకోర్టుకున్న అధికారాలను ఉద్దేశ్యపూర్వకంగా ధిక్కరించినట్టు స్పష్టమవుతోందని, తీర్పును వ్యతిరేకంగా ప్రజాభిప్రాయాన్ని ప్రోత్సహించే విధంగా ఆమె వ్యాఖ్యలు ఉన్నాయని ఈ నోటీసు పేర్కొంది. కాగా, 26,000 మంది టీచర్ల నియమకాల రద్దును మమతా బెనర్జీ ఇటీవల సవాలు చేస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు. "ఎవరి ఉద్యోగమైనా ఊడబెరికే హక్కు ఎవరికుంటుంది? ఎవరికీ ఉండదు. మా ప్లాన్ 'ఏ' రెడీగా ఉంది, బి,సి,డి,ఈ కూడా రెడీగా ఉంది. ఈ మాట అన్నందుకు నన్ను జైలులో పెట్టొచ్చు. అయినా ఖాతరు చేయను" అని మమతా బెనర్జీ అన్నారు. కోర్టు నిర్ణయం వెనుక "కుట్ర" ఉందని కూడా ఆరోపించారు. విద్యావ్యవస్థను నాశనం చేయడమే లక్ష్యమని, అర్హులైన టీచర్లను దొంగలు, అనర్హులుగా ముద్రవేసే ప్రయత్నం జరుగుతోందని అన్నారు.

## ఎస్ఎఫ్ఐ జనగామ జిల్లా నూతన కార్యదర్శిగా దాసగాని సుమ ఏకగ్రీవ ఎన్నిక



జనగాం (నమస్తే హైదరాబాద్) భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జనగామ జిల్లా నాలుగో మహాసభల సందర్భంగా జిల్లా కార్యదర్శి గా దాసగాని సుమ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా బాధ్యతలు ఇచ్చిన రాష్ట్ర కమిటీకి ధన్యవాదాలు తెలిపిన. జనగామ జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఉద్యమాన్ని ముందుకు తీసుకపోవడంలో తమ వంతు కృషి చేస్తామని అన్నారు. విద్యార్థుల సమస్యలు పరిష్కారంలో ముందుండి పోరాటం చేస్తామని అన్నారు. స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం అనే ఆశయాల సాధన లో ముందుకు సాగుతామని అన్నారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి. విద్యారంగానికి బడ్జెట్ లో 30% శాతం నిధులు కేటాయించాలి.

కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలి. ప్రవేట్ విద్యా సంస్థలలో అక్రమంగా వసూలు చేస్తున్న ఫీజులను అరికట్టాలి. ప్రభుత్వ విద్య సంస్థలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలి

ఈ మహాసభల సందర్భంగా పలు భవిష్యత్ కర్తవ్యాల పై తీర్మానం చేసి నట్టు తెలిపారు. 15మంది తో జిల్లా కమిటీ ఎన్నుకున్నారని తెలియజేశారు.

# మేము చైనీయులం ఎవరికీ తలొగ్గం: మావో నింగ్

మావో నింగ్ %శ% లో పోస్ట్ చేసిన వీడియోలో, జెడాంగ్ ఇలా అన్నారు, "ఈ యుద్ధం ఎంతకాలం ఉంటుందో తెలియదు. ఇది ఒకప్పుడు అధ్యక్షుడు ట్రూమాన్ మీద ఆధారపడి ఉండేది. అదిప్పుడు అధ్యక్షుడు ఐసెన్ హోవర్ మీద ఆధారపడి ఉంది. తదుపరి అమెరికా అధ్యక్షుడు ఎవరైనా సరే అది వారి ఇష్టం. ఈ యుద్ధం ఎంతకాలం కొనసాగుతుందనే దానితో సంబంధం లేకుండా, మేము ఎప్పటికీ లొంగం. మేము పూర్తిగా విజయం సాధించే వరకు పోరాడుతాము" అని జెడాంగ్ అన్నారు. ఇలా ఉండగా, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బుధవారం చైనాపై సుంకాలను తక్షణమే 125 శాతానికి పెంచుతున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఏప్రిల్ 10 నుండి అమెరికా వస్తువులపై సుంకాన్ని 34 శాతం నుండి 84 శాతానికి పెంచిన చైనా ప్రతీకార చర్య తర్వాత అమెరికా అధ్యక్షుడు ఈ కొత్త టారిఫ్ ప్రకటించారు.

# హైకోర్టు తీర్పును సమర్ధించిన సుప్రీం

కూడిన ధర్మాసనం పిటిషన్‌ను కొట్టివేసింది. హైకోర్టు తీర్పు ప్రకారం వివాదాస్పద ప్రశ్నలను నిపుణుల కమిటీకి ప్రతిపాదించి రెండు నెలల్లోపు మొత్తం నియామక ప్రక్రియను పూర్తిచేయాలని బోర్డును ఆదేశించింది. అలాగే ఇప్పటికే పూర్తయిన నియామకాలపై ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేయాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది.గ్రేటర్ వ్యాప్తంగా పగటి ఉష్ణోగ్రతలు 39-40 డిగ్రీలుగా నమోదవుతున్నా 42 డిగ్రీల తీవ్రత కన్పిస్తోంది. వేడిగాలుల తీవ్రత సాయంత్రం 5గంటల వరకు కొనసాగుతుండటంతో మధ్యాహ్నం ప్రధాన రహదారులపై వెళ్లే వాహనదారులు వేడిగాలులతో ఇబ్బందులు పడుతున్నారు. ఎండతీవ్రత కారణంగా మధ్యాహ్నం 2-3 గంటల సమయంలో పలు ప్రాంతాల్లో ప్రధాన రహదారులపై వాహనాల రద్దీ కొంత తక్కువగా ఉంటుంది.

## జై బాపు జై భీమ్ జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలి

### జై బాపు జై భీమ్ జై సంవిధాన్ మండల కోఆర్డినేటర్ పానుగంటి నరసింహారెడ్డి

నాగారం,నమస్తే హైదరాబాద్: (ఏప్రిల్ 10 ) భారత రాజ్యాంగాన్ని రక్షించడంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ తీసుకున్న జై బాపు జై భీమ్ జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని జై బాపు జై భీమ్ జై సంవిధాన్ నాగారం మండల కోఆర్డినేటర్ పానుగంటి నరసింహారెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని డి. కొత్తపల్లి గ్రామంలో ఏఐసీసీ పిలుపు మేరకు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తొడుసు లింగయ్య ఆధ్వర్యంలో డి కొత్తపల్లి గ్రామంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ ర్యాలీ నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాసే విధంగా బిజెపి ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలని అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ కు జరిగిన అవమానాన్ని దేశ ప్రజలకు వివరించి మేలుకొల్పడం ద్వారా భారత రాజ్యాంగాన్ని రక్షించుకోగలమని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రపంచం మొత్తం ఆదర్శంగా తీసుకునే మహాత్మా గాంధీని ఆయన సొంత దేశంలోనే ఒక పాలక పార్టీ నెమ్మదిగా తొలగిస్తుందని ఒక ఇంటర్నేషనల్ మీడియా వార్త కథనాలు రాసిందంటే పరిస్థితి ఏ విధం గా ఉందో అర్థం చేసుకోవచ్చు. అందుకే కాంగ్రెస్ ముందడుగు వేసి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్, మహాత్మా గాంధీ వారసత్వాన్ని కాపాడుకునేందుకు పెద్ద ఎత్తున చర్యలు చేపడుతుందని తెలిపారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ను అవమానించడం లేదా ఆయన ఆలోచనలను వ్యతిరేకించడం అంటే దేశంలోని తొంబై శాతం ప్రజల హక్కులను ఉల్లంఘించడం గానే భావించాలని అన్నారు. ఒకప్పుడు భారత దేశ స్వాతంత్రం, ప్రజాస్వామ్యానికి నిర్మాతగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు రాహుల్ గాంధీ, ఖర్గే నేతృత్వంలో పోరాటం చేస్తుందని అన్నారు. అందులో భాగంగా భారత రాజ్యాంగాన్ని రక్షించాలనే ఉద్దేశంతో మహాత్మా గాంధీ (బాపు) డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్( భీమ్) భారత రాజ్యాంగం (సంవిధాన్ ) ఆదర్శాలను దేశ ప్రజలకు మరొకసారి తెలియచేస్తూ ఈ నినాధాన్ని కాంగ్రెస్ పార్టీ





ప్రజలలోకి తీసుకు వెళుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు, జిల్లా నాయకులు జాజుల వీరయ్య, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల ప్రతాప్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు కొండ మల్లేష్, మండల ప్రధాన కార్యదర్శి నాతి వెంకన్న , ఆకుల శ్రీను, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కన్నెబోయిన వెంకట భిక్షం, పసుపులేటి వెంకటరెడ్డి, యలమకంటి సోమయ్య,భయ్యం వెంకన్న, కన్నెబోయిన రమేష్, చిత్తలూరి ఎల్లయ్య, బెల్లి సైదులు,డి కొత్తపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు గైగుల లింగయ్య టీపీసీసీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొలిపాక సాయికుమార్, ఎన్ఎస్యుఐ మండల అధ్యక్షులు మొదీల విజయ్, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దేవరకొండ కిరణ్ , యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జక్కలి నరేష్, ఆకుల వెంకన్న,దేవరకొండ మల్లయ్య చిప్పలపల్లి ఉపేందర్, దారం రమేష్, పాల్వాయి పరశురాములు, బైరబోయిన సత్తయ్య,అనంతుల వెంకటయ్య, ఆవుల నరేష్, దున్నపోతుల చంద్రశేఖర్, చిప్పలపల్లి శ్రీకాంత్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మానసిక దివ్యాంగ చిన్నారులతో కలసి పుట్టినరోజు వేడుకలు జరుపుకున్న వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య

**హనుమకొండ ఏప్రిల్ 10 నమస్తే హైదరాబాద్**హన్మకొండ: వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య తన పుట్టినరోజు వేడుకలను మానసిక దివ్యాంగ చిన్నారులతో కలిసి జరుపుకున్నారు. కనకదుర్గ కాలనీలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో మల్లికాంబ మనోవికాస కేంద్రానికి చెందిన మానసిక దివ్యాంగ చిన్నారులు వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య కలసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ డా.కడియం కావ్య, చిన్నారులను ఆప్యాయంగా పలకరించారు. దివ్యాంగ చిన్నారులతో కొంత సమయం గడిపిన ఎంపీ యోగక్షేమాలను, వారు ఏం చదువుతున్నారు, ఎందులో ప్రతిభ కలిగి ఉన్నారో అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంపీ చిన్నారులకు స్వయంగా స్వీట్లు తినిపించారు. ప్రతి ఏడాది తన పుట్టినరోజు వేడుకలను మానసిక దివ్యాంగ చిన్నారులతో కలిసి జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉంటుందని ఎంపీ డా.కడియం కావ్య తెలిపారు.





## ఆరుగాలం కష్టపడి పండించిన పంటను దళారుల చేతుల్లో పోసి మోసపోవద్దు

## నాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తొడుసు లింగయ్య

నాగారం, నమస్తే హైదరాబాద్: (ఏప్రిల్ 10 ) ఆరుగాలం కష్టపడి పండించిన పంటను దళారుల చేతుల్లో పోసి రైతులు మోసపోవద్దని నాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తొడుసు లింగయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పసునూరు, ఫణిగిరి, గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వం కల్పించే మద్దతు ధరను పొందుకోవాలని అన్నారు. సన్న వడ్ల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న ఐదు వందల రూపాయల బోనస్ ని రైతులు వినియోగించుకోవాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని నిర్వాహకులకు సూచించారు. అనంతరం ఓఆర్ఎస్ ప్యాకెట్లు రైతులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం శోభారాణి, ఏఈఓ శ్రీను, జై బాపు జై భీమ్ జై సంవిధాన్ మండల కోఆర్డినేటర్ పానుగంటి నరసింహారెడ్డి, పసుపులేటి వెంకట్ రెడ్డి, ఎల్మ కంటి సోమయ్య, భయం వెంకన్న,గుడి చైర్మన్ లక్ష్మీకాంత్, మార్కెట్ డైరెక్టర్ జంపాల రవి, బత్తుల కరుణాకర్, శేఖర్ రెడ్డి, నాతి వెంకన్న, దారం రమేష్, పసునూరు మాజీ ఎంపీటిసి మంజుల, నరేష్, సోమయ్య, సంపత్, ఏఎన్ఎం లక్ష్మీబాయి,సెంటర్ నిర్వాహకులు స్నేహలత, మల్లెపాక ఉప్పలమ్మ నరాల రేణుక అంజమ్మ,పి.కరుణ అధ్యక్షులు అశ్విని పూలమ్మ రేణుక ఎమ్మెస్ అధ్యక్షురాలు శోభ సంఘ బంధం అధ్యక్షురాలు ఉపేంద్ర, ఎం.ఉపేంద్ర రైతులు తదితరులు పాల్గొన్నారు.





## దాయం విక్రమ్ రెడ్డికి నివాళులు



నాగారం నమస్తే హైదరాబాద్: (ఏప్రిల్ 10 ) తుంగతుర్తి మండలం వెంపటి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, మాజీ మార్కెట్ చైర్మన్ కీ. శే. దాయం విక్రమ్ రెడ్డి ఇటీవల మరణించడంతో విషయం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర కార్యదర్శి ప్రకాష్ రెడ్డి, రాష్ట్రకార్యవర్గ సభ్యులు తుంగతుర్తి నియోజకవర్గ ఇంచార్జి కడియం రామచంద్రయ్య మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారి వెంట బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దండ శ్రీనివాస్ రెడ్డి, సామ మహేందర్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు కంచర్ల నర్సింహా రెడ్డి, మేడబోయిన యాదగిరి సంతోష్ నాయక్, సత్యనారాయణ, నాగరాజు, మల్లయ్య, ఎల్లయ్య, ముత్తయ్య, గట్టయ్య, తదితరులు ఉన్నారు.

## సోమయ్య మృతదేహానికి నివాళులర్పించి ఆర్థిక సాయం అందజేసిన పెద్ది కృష్ణమూర్తి గౌడ్



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్)దేవరుప్పుల మండలం మన్ పహాడ్ గ్రామానికి చెందిన మాజీ వార్డ్ సభ్యురాలు జోగు నాగమ్మ భర్త జోగు సోమయ్య మరణించగా గురువారం వారి ఇంటికి వెళ్ళి సోమయ్య భౌతిక దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబసభ్యులకు పరామర్శించి ఆర్థిక సాయం అందజేసిన దేవరుప్పుల మండల పిఏసిఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జోగు యాకన్న,పారుపెల్లి శ్రీనివాస్, దావుల యాకన్న,సీత మల్లేష్,చీకటి యాదగిరి,జోగు ఉప్పన్న,మల్లయ్య,నిమ్మల సొమ్మల్లు,వర్రె సోమన్న,చింతకింది కొండయ్య,జోగు వెంకన్న,వెల్పుగొండ పవన్,దామెర మహేందర్,కాదరి శేఖర్,తోటకూరి రమేష్,కారుపోతుల యాకస్వామి,పత్తేపురపు శేఖర్,నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షుడు ఉప్పుల సాయి ప్రకాష్,ఆకుల సంతోష్,కారుపోతుల సురేష్,తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థులకు ఆలివ్ మిఠాయి దొరరాజు అందిస్తున్న సేవలు అభినందనీయం...ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నమస్తే హైదరాబాద్ (కూకట్ పల్లి): కూకట్పల్లి (నమస్తే హైదరాబాద్) :ప్రతి సంవత్సరం కూకట్పల్లి నియోజకవర్గం లో ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ ఉన్న 10 వ తరగతి విద్యార్థులలో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తున్న వారికి ఆలివ్ మిఠాయి దొరరాజు 1 లక్ష రూపాయలు ఎంత మందికి వస్తె అంత మందికి అందించడం జరుగుతుంది. అలాగే ఈ సంవత్సరం కూడా అదే రీతి లో అందించడానికి బాగా చదవండి లక్ష రూపాయలు గెలవండి అనే కర పత్రాన్ని కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేత ఆవిష్కరించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ ఆలివ్ మిఠాయి దొరరాజు పిల్లల లో ఒక మోటివేషన్ తీసుకువచ్చి వారి భవిష్యత్ కు భరోసా ఇవ్వడమే కాకుండా ప్రతి సంవత్సరం వారి తల్లి తండ్రులతో ఉపాధ్యాయుల తో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి వారిలో ఒక నూతన ఉత్సాహం నింపుతున్నారు అని కొనియాడారు. ఈ సందర్భంగా దొర రాజు మాట్లాడుతూ ఈ సంవత్సరం నుంచి విద్యార్థులు కు ప్రతి ఆదివారం సాయంత్రం 5 గంటలకు జూమ్ మీటింగ్ ద్వారా నిపుణులు అయిన వారితో విద్యార్థులు కు ఉండే సమస్యలకు పరిష్కార మార్గాన్ని చూపడం. పదవ తరగతి తర్వాత వారు ఎటువంటి కోర్సులు తీసుకోవాలి స్ట్రాటజీ ఏమిటి, టైం మేనేజ్మెంట్ వంటి వాటికి నిపుణులు అందుబాటులో ఉంటారని ప్రతి ఒక్క విద్యార్థి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.





## అమృత్ నగర్ తండాలో పర్యటించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కార్పొరేటర్ సతీష్ గౌడ్

కూకట్పల్లి (నమస్తే హైదరాబాద్ ):ఫతేనగర్ డివిజన్ పరిధిలోని అమృత్ నగర్ తండాలో స్థానిక తండావాసులతో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ సతీష్ గౌడ్ సమస్యలపై చర్చించడం జరిగింది. అందులో భాగంగా అమృత్ నగర్ తండాలో నివసించే నివాసితులు 127 డబల్ బెడ్ రూములకు కాను 69 మందికి డబల్ బెడ్రూంలో మంజూరైనవి మిగతా 58 మందికి కూడా డబల్ బెడ్ రూమ్ లు ఇప్పించినట్టయితే మేము సుఖమైన జీవితం గడపడానికి ఆస్కారం ఉంటుంది. దయతలిచి మాకు డబల్ బెడ్ రూమ్ 58 గృహస్తులకు ఇప్పించాలని ఎమ్మెల్యే కోరడం జరిగింది. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పేద ప్రజలపై చిత్త శుద్ధితో డబల్ బెడ్రూంలు పేద ప్రజలకు లక్కీ డిప్ ద్వారామంజూరు చేయడం జరిగింది. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినాక అటువంటి చర్యలు ఏమి తీసుకోకుండా కాలయాపన సాగిస్తుంది అతి త్వరలో జిహెచ్ఎంసి కమిషనర్ తో మాట్లాడి డబల్ బెడ్ రూమ్ ఇప్పించే చర్యలు తీసుకుంటానని అక్కడి ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో అమృత్ నగర్ తండా వాసులు నాయకుడు కూడా నాయక్, ముత్య నాయక్ మోహన్ నాయక్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంచి బిక్షపతి సుదర్శన్ రెడ్డి వీరేశం బాగయ్య శేఖర్ గట్ల పాల్గొనడం జరిగింది.







## తెలంగాణ కోర్టు ఉద్యోగాల రాత పరీక్షల తేదీలు ఇవే..

హైదరాబాద్, ఏప్రిల్ 10: తెలంగాణలో ఈ ఏడాది ప్రారంభంలో రాష్ట్ర హైకోర్టు ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈ పరీక్షలు ఏప్రిల్ 15వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా పలు పరీక్ష కేంద్రాల్లో ప్రారంభంకానున్నాయి. తాజాగా ఈ పరీక్షలకు సంబంధించిన హాల్‌టికెట్లను సైతం హైకోర్టు విడుదల చేసింది. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ యూజర్ ఐడీ, పాస్‌వర్డ్‌లు నమోదు చేసి హాల్‌టికెట్స్ డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ నోటిఫికేషన్ కింద సుమారు 1673 ఎగ్జామినర్, జూనియర్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్, రికార్డ్ అసిస్టెంట్, కాపీయిస్ట్, సబ్–ఆర్డినేట్ సర్వీస్ పోస్టులను భర్తీ చేయనున్నారు. ఈ ఉద్యోగాలకు రాత పరీక్షలు ఏప్రిల్ 15 నుంచి 20వ తేదీ వరకు షిఫ్టుల వారీగా తెలంగాణ హైకోర్టు నిర్వహించనుంది. ఎగ్జామినర్ పరీక్ష తేదీ: ఏప్రిల్ 15, 2025. జూనియర్ అసిస్టెంట్ పరీక్ష తేదీ: ఏప్రిల్ 16, 2025.

ఫీల్డ్ అసిస్టెంట్ పరీక్ష తేదీ: ఏప్రిల్ 20, 2025.

రికార్డ్ అసిస్టెంట్ పరీక్ష తేదీ: ఏప్రిల్ 20, 2025.

కాపీయిస్ట్ పరీక్ష తేదీ: ఏప్రిల్ 15, 2025.

టైపిస్ట్ పరీక్ష తేదీ: ఏప్రిల్ 15, 2025.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పిఏసిఎస్ డైరెక్టర్ కృష్ణమూర్తి గౌడ్



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో గురువారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా సహకార అధికారి రాజేందర్ రెడ్డి. దేవరుప్పుల మండల పిఏసిఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్, ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ సంతోష్, సీఈఓ కృష్ణమూర్తి. సిబ్బంది. గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు, తదితరులు, పాల్గొన్నారు.

## ఘనంగా ముత్యాలమ్మ బోనాలు



సూర్యాపేట జిల్లా ( నమస్తే హైదరాబాద్ ప్రతినిధి) : తిరుమలగిరి మండలం గుండెపురి గ్రామంలో ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగను కుల మతాలకు అతీతంగా గ్రామ దేవత ముత్యాలమ్మకు మొక్కులు చెల్లించి చీర శారలతోటి మహిళలు ఘనంగా నిర్వహించి అమ్మవారికి ప్రశాంతమైన వాతావరణంలో బోనాలు నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలోని అన్ని కూడళ్లను అభివృద్ధి చేసి సుందరికరిస్తాం

### శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ

నమస్తే హైదరాబాద్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని గచ్చిబౌలి జంక్షన్, నల్లగండ్ల తెల్లాపూర్ చౌరస్తా జంక్షన్ ల వద్ద చేపట్టిన సుందరికరించి, విద్యుత్తు వెలుగులతో అభివృద్ధి చేసిన కూడలిలను కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, గంగాధర్ రెడ్డితో కలిసి పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ప్రారంభించారు. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ప్రతి కూడలిని సుందర శోభిత వనంగా తీర్చిదిద్దుతామని, అభివృద్ధి చేసిన జంక్షన్లను ప్రారంభించుకోవడం చాలా సంతోషకరంగా ఉందని %ఖాజ% చైర్మన్ గాంధీ తెలియచేసారు. అన్ని హంగులతో , సకల సౌకర్యాలతో కూడలిని అభివృద్ధి చేయడం జరిగింది. ప్రజలు, వాహనదారులను, చూపరులను ఆకట్టుకునేలా అద్భుతంగా కూడలిలను తీర్చిద్దిద్దడం జరిగింది. చక్కటి స్వచ్ఛమైన ఆహ్లాదకరమైన పచ్చదనంతో కూడిన కూడళ్లను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# విక్రమ్ రెడ్డి సేవలు మరువలేనివి

### దాయం విక్రమ్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్

నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఏప్రిల్ 10:వెంపటి గ్రామ భివృద్ధికి, ఈ ప్రాంత ప్రజల కోసం దాయం విక్రమ్ రెడ్డి చేసిన సేవలు మరువలేనివి అని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ అన్నారు. గురువారం మండల పరిధిలోని వెంపటి గ్రామంలో ఇటీవల మరణించిన తిరుమలగిరి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కామ్రేడ్ దాయం విక్రమ్ రెడ్డి కుటుంబాన్నీ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ గుజ్జ దీపిక యుగంధర్ రావు, రాష్ట్ర నాయకులు యుగంధర్ రావు తో కలిసి తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ పరామర్శించారు. అనంతరం ఆయన చిత్రపటానికి నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళు లర్పించి సంతాపం వ్యక్తం చేసి, కుటుంబ సభ్యులను పరామర్శించి మాట్లాడారు. వెంపటి గ్రామంలో నూతన ఎస్సీ కాలనీ ఏర్పాటుతోపాటు గ్రామాభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని ఆయన మరణం మీ గ్రామానికి తీరని లోటని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు దేశ



బోయిన హరీష్ యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం యాదవ్,జిల్లా నాయకులు గుండగానీ రాములు గౌడ్, గోపాల్ రెడ్డి,తునికి సాయిలు, గాజుల యాదగిరి, దుర్గయ్య, కొండగడుపుల నాగయ్య, తునికి లక్ష్మమ్మ, మల్యాల రాములు,గోపగాని రమేష్, వీరోజీ,జెక్కి సతీష్, రచ్చ నవీన్,అంబేద్కర్, తూము బిక్షం, తప్పట్ల ఎల్లయ్య, వివిధ మండలాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని విక్రమ్ రెడ్డికి నివాళులర్పించారు.

# ఈద్ మిలాప్ కార్యక్రమంలో ఎమ్మెల్యే గాంధీ




నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : చందానగర్ డివిజన్ పరిధిలోని జవహర్ నగర్ కాలనీలో జమైత్ ఉల్ అన్సార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈద్ మిలాప్ కార్యక్రమంలో పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసం తర్వాత ప్రతీ ఏడాది ముస్లిం వెల్ఫేర్ ఆధ్వర్యంలో కులమతాలకు అతీతంగా నిర్వహించే ఈద్ మిలాపలో పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు. మతసామరస్యానికి ప్రతీకగా ఈద్ మిలాప్ జరుపుకుంటారని అన్నారు. ముస్లిం మైనార్టీల కోసం రాష్ట్ర ప్ర భుత్వం ఎన్నో కార్యక్రమాలకు చేపడుతోందని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, జమయిత్ ఉల్ అన్సార్ శేరిలింగంపల్లి ఈద్ మిలాప్ సెలెబ్రేషన్స్ ప్రెసిడెంట్ మసూద్ అలీ మహ్మద్ ,జనరల్ సెక్రటరీ మహ్మద్ అజీజ్ ఉల్ హాక్,జాయింట్ సెక్రటరీ మహమ్మద్ అక్రముద్దీన్, మహ్మద్ జాఫర్ అహ్మద్, ట్రెజరర్ మహ్మద్ షబీర్ అహ్మద్ మహమ్మద్ బేగ్, అక్బర్ ఖాన్, యూసఫ్, అంజాద్ మరియు ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ కలయిక

నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : ఈ నెల 27న వరంగల్లో నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ప్రజలు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని శేరిలింగంపల్లి సీనియర్ సీనియర్ నాయకులు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, వివేకానంద నగర్ కార్పొరేటర్ రోజాదేవి రంగారావు పిలుపునిచ్చారు. గురువారం మియాపూర్ లోని అతిధి ఫంక్షన్ హాల్ లో గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, వివేకానంద నగర్ కార్పొరేటర్ రోజాదేవి రంగారావు అధ్యక్షతన నిర్వహించిన శేరిలింగంపల్లి బీఆర్ఎస్ ముఖ్య నాయకుల ఆత్మీయ సమావేశంలో వారు మాట్లాడారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ నెల ఏప్రిల్ 27 న జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ప్రజలు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. బీఆర్ఎస్ తెలంగాణ రాష్ట్రం కోసం ఏర్పాటైన పార్టీ అని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో పదేళ్ల రాష్ట్రం సర్వోతోముఖాభివృద్ధి జరిగిందన్నారు.కాంగ్రెస్ పార్టీ ఏ ఒక్క హామీని కూడా సంపూర్ణంగా అమలు చేయకుండా ఆపసోపాలు పడుతుందని




విమర్శించారు. ఈ కార్యక్రమంలో మారబోయిన రవి యాదవ్,పురుషోత్తం యాదవ్, మిద్దేల మల్లా రెడ్డి, హరీష్ రావు, రవీందర్ యాదవ్,బాబు మోహన్ మల్లేష్,తిరుమల్లేష్, శ్రీకాంత్, శ్రీనివాస్ గౌడ్, రామకృష్ణ, శేఖర్ గౌడ్, బిఎస్ఎన్ కిరణ్ యాదవ్, రోజా, శ్రీనివాస్, బాబూమియా, జమీర్ సలీం, భద్రయ్య, సతీష్ రావు, అలాఉద్దీన్ పటేల్, రాములు, పెద్ద భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# బాలచిత్తారి నగర్లో సీసీ రోడ్ పనులకు భూమిపూజ

### స్థానికుల సంవత్సరాల కోరికకు నేడు రూపురేఖ



బోడుప్పల్, ఏప్రిల్ 10:బోడుప్పల్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 15వ డివిజన్ బాలచిత్తారి నగర్లో సీసీ రోడ్ అభివృద్ధి పనులు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమాన్ని మాజీ కార్పొరేటర్ కొత్త దుర్గమ్మ పాండు గౌడ్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, “ఇటివరకు ఈ ప్రాంతంలో సరైన రోడ్డు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వర్షాకాలంలో మరింత క్లేశంగా మారేది. ఇప్పుడు మంజూరు అయిన సీసీ రోడ్డు ద్వారా ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది. కాంట్రాక్టర్ కుంచం శ్రవణ్ కుమార్ ఈ పనులను నాణ్యతతో, సకాలంలో పూర్తి చేయాలని సూచించాను” అని అన్నారు.

ఈ రోడ్డు మంజూరు కావడంలో కీలక పాత్ర పోషించిన కొత్త కిషోర్కు కాలనీవాసులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అభివృద్ధి పనులు వేగవంతం కావాలనే ఆకాంక్షను వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు రూపని శంకరయ్య, మైనారిటీ అధ్యక్షుడు అక్బర్, శ్రీ మహాలక్ష్మి కాలనీ అధ్యక్షుడు విష్ణు, ఇతర కాలనీవాసులు పాల్గొన్నారు. స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం

## 30 ఏళ్ల కలను సహకారం చేసిన సీఎం రేవంత్ రెడ్డి జీడి వీరస్వామి తిమ్మాపురం మాజీ సర్పంచ్



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఏప్రిల్ 10:
దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో కుల గణన చేపట్టి బీసీలకు రాజకీయాల్లో,ఉద్యోగ అవకాశాలలో 42శాతం రిజర్వేషన్లు,ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగల 30 ఏళ్ల కల నెరవేరుస్తూ ఎస్సి వర్గీకరణ బిల్లుకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలపడంతో కాంగ్రెస్ శ్రేణులు సంబరాల్లో మునిగిపోయారు.గురువారం మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు,మాజీ సర్పంచ్,సామాజిక ఉద్యమకారుడు జీడి వీరస్వామి ఆధ్వర్యంలో అంబేద్కర్,పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి,సీఎం రేవంత్ రెడ్డి,స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్సీల్లో ఉపకులాల్ని 3 గ్రూపులుగా విభజించి 15శాతం రిజర్వేషన్లు కల్పించడం,బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ సీఎం రేవంత్ సర్కార్ ఆమోద ముద్ర వేయడం ఆనందంగా ఉందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మాటకు కట్టుబడి ఉందని,ఎస్సీ వర్గీకరణ బిల్లుకు గవర్నర్ ఆమోదం తెలపడంతో ఇకపై వెలువడే అన్ని ప్రభుత్వ నోటిఫికేషన్లలో ఈ రిజర్వేషన్లు అమలు కానున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు పాలెల్లి సురేష్,జాల నర్సయ్య,గుయ్యని బాబు,కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు దాసరి సోమయ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోలి కోటిరెడ్డి,గుడిపెల్లి మధుసూదన్ రెడ్డి,గుడిపెల్లి వెంకట్ రెడ్డి,ఉప సర్పంచ్ బుడిగె వెంకన్న,కాంగ్రెస్ నాయకులు నిమ్మల శేఖర్,ఇటికాల చిరంజీవి,నర్సింగ వెంకటేశ్వర్లు,బింగి బాలరాజు,కర్నాని సైదులు,రమణ,బొల్లం బాలరాజు, బొల్లం వెంకన్న, కర్నాని రమేష్, కర్నాని జానయ్య జీడి సైదులు,జీడి భాస్కర్,జీడి రవీందర్,జీడీ వెంకన్న, మిర్యాల సుదర్శన్, మామిడి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన కొడకండ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల అండాలు





దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్ ) : పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు. రైతులు పండించిన ధాన్యాన్ని మద్దతు ధర పొందాలని కొడకండ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల అండాలు అన్నారు. దేవరుప్పుల మండలం రాంబోజి గూడెం రామరాజు పల్లి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన కొడకండ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల అండాలు సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు మద్దతు ధర అందిస్తున్నారని తెలిపారు. రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని తెలిపారు. దళారులను నమ్మి రైతులు మోసపోవద్దనే ఉద్దేశంతో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం వెంకట్రెడ్డి,పరిదుల భాస్కర్ ,మేడ కొండయ్య, అనుగుల శీను. అనుగుల సంధ్య, మంజుల, చెంచు మల్లారెడ్డి, పైండ్ల దామోదర్, దాస గాని తుకారం , బోయిని రాజు, బోయిని భాస్కర్, ఉప్పునూతల సురేష్, ఉప్పునూతల అయోధ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు, పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలన్నింటినీ అమలు చేయాలి

## – సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా డిమాండ్




నమస్తే హైదరాబాద్ :
కాంగ్రెస్ ప్రభుత్వము ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలన్నింటిని అమలు చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ డిమాండ్ చేశారు.

గురువారం భూదాన్ పోచంపల్లి సిపిఎం మండల కార్యాలయంలో మండల కమిటీ సమావేశం మండల కార్యదర్శివర్గ సభ్యులు గూడూరు బుచ్చిరెడ్డి అధ్యక్షతన జరుగగా ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని చెప్తున్నా ఇంకా రేషన్ కార్డులు లేని వాళ్ళు వేలాది మంది రాష్ట్రవ్యాప్తంగా జిల్లా వ్యాప్తంగా ఉన్నారని మరి వారందరికీ ఎందుకు సన్న బియ్యం అందించడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వ పథకాలు కొందరికి అందడం కొందరికి అందకపోవడం చాలా దారుణమని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అర్హత ఉండి రేషన్ కార్డు లేని వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని, ఇంకా పెన్షన్లు రాని వారికి కూడా అన్ని రకాల పెన్షన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇంకా రుణమాఫీ రైతు భరోసా కోసం రైతాంగం ఎదురు చూస్తున్నారని వారందరికీ ఎప్పుడు రుణమాఫీ రైతు భరోసా కింద డబ్బులు అందిస్తారో తెలియజేయాలని అన్నారు. పోచంపల్లి ప్రాంతం మూసీ జల కాలుష్యంతో అనేక రకాలైన జబ్బులు, బాధలు, కష్టాలు ఈ ప్రాంత ప్రజలు, రైతులు, కూలీలు ఎదుర్కొంటున్నారని వెంటనే జలకాలుష్యాన్ని అరికట్టడానికి ఎస్.టి.పి ప్లాంట్లు ఏర్పాటు చేయాలని, ప్రత్యామ్నాయంగా గోదావరి జలాలు అందించాలని సూచించారు. ఈ ప్రాంతంలో ప్రధాన పంట వరి, వరి ధాన్యానికి ప్రభుత్వం బోనస్ ఇస్తానని చెప్పి సన్న రకానికి ఇస్తానని చెప్పడం విరమించుకొని దొడ్డు రకానికి కూడా బోనసివ్వాలని కోరారు. ఇంకా ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, మండల కార్యదర్శివర్గ సభ్యులు పగిళ్ల లింగారెడ్డి, మంచాల మధు, ప్రసాదం విష్ణు, అందెల జ్యోతి, మండల కమిటీ సభ్యులు నోముల కృష్ణారెడ్డి, పత్తి బిక్షపతి, సామ జంగారెడ్డి, కోట అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన తహసీల్దారుగా అడేపు అండాలు బాధ్యతల స్వీకరణ



దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్)
దేవరుప్పుల మండల నూతన తహసిల్దార్ గా ఆడేపు అండాలు గురువారం బాధ్యతలు చేపట్టారు. గతంలో చేసిన తహసిల్దార్ మహిపాల్ రెడ్డి తరిగొప్పులకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా నూతన తహసిల్దార్ ఆడేపు అండాలు మాట్లాడుతూ మండలంలోని రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు. కులం ఆదాయ ధ్రువపత్రాలు అర్హులైన ప్రతి ఒక్కరికి చేరువ చేసి మండలాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తానన్నారు . సిబ్బంది అందరూ తమ విధుల పట్ల బాధ్యతలు వ్యవహరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరించాలన్నారు.

# స్థానిక సంస్థన్నికలను వెంటనే నిర్వహించాలి -CPM

## జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దాసరి పాండు డిమాండ్



నమస్తే హైదరాబాద్ : రిజర్వేషన్ల పేరుతో స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదా వేయవద్దని వెంటనే రిజర్వేషన్ల సమస్యను పరిష్కరించి స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం రోజునఆత్మకూర్ మండల కమిటీ సమావేశం సిపిఎం సీనియర్ నాయకులు రచ్చ గోవర్ధన్ అధ్యక్షతన జరగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా దాసరి పాండు పాల్గొని మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు జరపక, పాలకవర్గం లేక గ్రామాలలో సమస్యలు పెద్ద ఎత్తున పేర్కపోయాయని వాటిని పట్టించుకుని తీర్చే నాధుడే లేదని ఆవేదన వెలులిబుచ్చారు. ఇప్పటికే గ్రామాలలో డ్రైనేజీ, వీధిలైట్లు, రోడ్లు, ఇతర మౌలిక సమస్యలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ప్రజలు తమకు ఎదురవుతున్న సమస్యలు చెప్పుకుందామంటే ఇంచార్జ్ అధికారులు కూడా అందుబాటులో దొరికే పరిస్థితి లేదని అన్నారు. రానున్న వేసవికాలంలో నీటి ఎద్దడి ప్రజలు ఎదుర్కునే పరిస్థితి ఉన్నదని ఆ సమస్యను ఎలా తీర్చగలరని ప్రభుత్వాన్ని పాండు ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలో రుణమాఫీ, రైతుబంధు పథకాలను పాక్షికంగా అమలు చేశారని అన్నారు. భూమిలేని వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 12వేల రూపాయలు ఇస్తానన్న ప్రభుత్వం జాబ్ కార్డు లింక్ పెట్టి ఆ పథకాన్ని కూడా అమలు చేయకుండా చూస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వము 12 లక్షల రూపాయలు ఇస్తామని చెప్పి నేటికీ ఆ మాట కనీసం మాట్లాడటం లేదని అన్నారు. ఇంకా గ్రామాలలో ఇండ్లు, ఇళ్ల స్థలాలు, పెన్షన్లు, రేషన్ కార్డులు లాంటి సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నా రూకేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు ధరలో పెరగడంతో ఇప్పటికే ప్రజలు త్రివం గాఇబ్బందులు పడుతున్నారు ఒంటగ్యాస్ సిలిండర్ పై 50 రూపాయలు పెంచడానికి త్రీ వం గా ఖండిస్తున్నాం కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారులను కొచ్చి నాటి నుండి కార్పొరేట్ కంపెనీలకు లక్ష కోట్లు రాయితులు ఇస్తూ పెడుతున్నారని ఈ భారాన్ని పేదలపై మోపుతుందని ఆరోపించారు 2014 సంవత్సరంలో ప్రధాన మోడీ అధికారంలోకి వచ్చినప్పుడు గ్యాస్ ధర 399 ఉండేది అని ప్రస్తుతం 950 రూపాయలకు చేరింది అంతర్జాతీయ మార్కెట్ ముడి సరుకులు ధరలు బాగా తగ్గి మోడీ ప్రభుత్వం మాత్రం ధరలు ఎందుకు సమదించలేదని ప్రశ్నించారు గ్యాస్ పెట్రోలు డీజిల్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారుఈ సమావేశంలో సిపిఎం సిపిఎంమండల కార్యదర్శి వేముల బిక్షం, టౌన్ కార్యదర్శి రాచమల్లు సత్తయ్య తుమ్మల సత్యనారాయణ రెడ్డిమల్లెల శ్రీశైలం, మర్రిపల్లి మల్లయ్య,ఎరుకల పాపయ్య, ఏపురి బుగ్గ రాములు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతలను అన్ని రకాలుగా ఆదుకుంటాం...

## కొడకండ్లలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి

నమస్తే హైదరాబాద్ : రైతులను అన్ని రకాలుగా ఆదుకుంటామని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం కొడకండ్ల శివారులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం రేవంత్ రెడ్డి చారిత్రాత్మక నిర్ణయం రూ 2 లక్షల పంట రుణమాఫీతో రైతులు సంతోషంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. అంతే కాకుండా రైతులు పండించిన ప్రతి పంటను ప్రభుత్వం నేరుగా కొనుగోలు చేస్తుండగా, దళారులను ఆశ్రయించి అన్నదాతలు నష్టపోవద్దని తెలిపారు. ముఖ్య%శీ%గా రైతులు అడిగిన ప్రతిచోట ధాన్యం కొనుగోళ్లు చేపడుతుండగా, ప్రభుత్వ నిబంధనల మేరకు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తేవాలని కోరారు. కాగా గ్రేడ్ మొదటి రకానికి రూ 2320, సాధారణ రకానికి రూ 2300 మద్దతు ధర చెల్లిస్తున్నట్లు పేర్కొన్నారు. సన్న రకం ధాన్యానికి అదనంగా ప్రభుత్వం రూ 500 బోనస్ చెల్లిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ యాదగిరి, మాజీ ఎంపీటీసీ అంజి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల వ్యాపారస్తుల వ్యాపారాలు దెబ్బ తీస్తున్న" మార్వాడీలు"

... చౌక ధరలకు నాణ్యతలేని వస్తువులు విక్రయిస్తూ ఆకర్షిస్తున్న మార్వాడీలు.
...బిల్లులు ఇవ్వరు....జీరో వ్యాపారాలు అధికం.
...మార్వాడీలకు అధికారులు,రాజకీయనాయకుల అండదండలు.
...మార్వాడీలు గోబ్యాక్ అంటూ మొబైల్ వ్యాపారులు ఆందోళన.
..రెడీమేడ్,ఎలక్ట్రికల్,ప్రొవిజన్ స్టోర్,ప్లే వుడ్ ,మొబైల్ వ్యాపారాల్లో మార్వాడీలు.
...ప్రొద్దుటూరులో మార్వాడి దుకాణాలు నిల్.
...మార్వాడీలు రాకతో వ్యాపారాలు దెబ్బతిన్నాయి,దుకాణాలు,ఇళ్ల బాడుగలు పెరిగాయి.
...మార్వాడీలపై ఉక్కుపాదం మోపేందుకు సిద్ధమైన అన్ని వ్యాపార సంఘాలు.

**నమస్తే హైదరాబాద్ :** పుట్టి, పెరిగిన గడ్డ లో ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు రాకపోయినా స్వశక్తితో జీవనం సాగించాలని నిరుద్యోగులు చిరు వ్యాపారాలు సాగిస్తున్నారు.వ్యాపారం పోటీ అధికం కావడంతో వచ్చే ఆశయాలతో జీవనాన్ని నెట్టుకొస్తున్నారు.ప్రభుత్వ,ప్రవేటు ఉద్యోగాలు రాకపోయినా సొంత ఊరిలో ఉన్న దాంట్లో తలో గంజి తాగి బతుకుదామని జీవిస్తున్న నంద్యాల వ్యాపారులకు ,ఒక వైపు వ్యాపారాలు సరిగా జరగకపోవడం,మరో వైపు ఆన్ లైన్ వ్యాపారాలు,పెద్ద,పెద్ద షాపింగ్ మాల్స్ రాకతో వ్యాపారాలు కుదేలయ్యాయి.పుండు మీద కారం పొడి చల్లిన విధంగా మార్వాడీలు నంద్యాలలో రంగప్రవేశం చేశారు.మొదట్లో చిన్న,చిన్న వ్యాపారాలు చేస్తూ తక్కువ ధరలకు అందిస్తుండడంతో ప్రజలు మార్వాడి వ్యాపార దుకాణాల్లోనే కొనుగోలు చేస్తున్నారు.ప్రజలు వస్తువుల నాణ్యత చూసుకోకుండా తక్కువ ధరలకు వస్తె చాలు అనుకోని మార్వాడీల వద్దనే కొనుగోలు చేస్తున్నారు.నంద్యాలలో ఒకొక్కరుగా మార్వాడీలు మొదట్లో రెడీ మేడ్ దుకాణాలు ఏర్పాటు చేసి ఉదాహరణకు 100 రూపాయలు విలువచేసే వస్తువులను 50 రూపాయలకే ఇవ్వడంతో ప్రజలు నాణ్యత చూసుకోకుండా కొనుగోలు చేసేవారు.ప్రజల ఆలోచనలు పసిగట్టిన మార్వాడీలు అన్ని వ్యాపారాలు ఒకొక్కటి ప్రారంభించారు.దుకాణాల బాడుగలుపెంచడం,దుకాణంఅడ్వాన్సులు 10 నెలలు ఇస్తాం అని చెప్పడంతో ప్రస్తుతం వ్యాపారం చేస్తున్న వారిని ఖాళీ చేయించి మార్వాడీలకు ఇవ్వడం మొదలు పెట్టారు. 4 వేలు బాడుగ ఇచ్చే ఇల్లు సైతం మార్వాడీలకు ఇస్తే అడ్వాన్సులు ఎక్కువ,బాడుగ లు అధికంగా ఇవ్వడంతో దుకాణాలు,ఇల్లు కొన్ని ప్రాంతాల్లో మార్వాడీల ఏరియా గా మారిపోయింది.ప్రధానంగా ప్లే వుడ్,రెడీ మేడ్,ఎలక్ట్రికల్,ప్రొవిజన్ స్టోర్ లలో నాసిరకం వస్తువులు విక్రయిస్తున్నారు.వ్యాపారం రాబట్టుకోవడానికి అన్ని రంగాల్లో ఉన్న టెక్నీషియన్స్ కు కమీషన్ ఏర్పాటు చేస్తూ దీపావళికి బహుమతులు ఇవ్వడం నేర్పించారు.ప్రజలు తమకు కావలసిన వస్తువులు కొనుగోలు చేయాలంటే ముందుగా స్థానిక వ్యాపారుల దుకాణాల పేర్లు చెప్పకుండా మార్వాడి దుకాణాల్లో సరుకు బాగుంటుందని,అక్కడ కొనుగోలు చేస్తేనే మేము పని చేస్తామనే పరిస్థితి కి తీసుకొచ్చారు.ప్రతి వస్తువుపై ఉన్న ఎమ్మార్పికి వారు విక్రయించే ధరకు అసలు పోలిక ఉండదు.ఏ వస్తువు కొనుగోలు చేసినా బిల్ ఇస్తే ఒట్టు.చివరకు రియల్ ఎస్టేట్ వ్యాపారంలో సైతం అడుగు పెట్టీ ధరలు అమాంతం పెంచివేశారు.కొన్ని ప్రాంతాల్లో దుకాణాలు,ఇల్లు బాడుగ లకు ఇవ్వకపోవడంతో పరిస్థితి చెయ్యిదాటి పోతుందని గ్రహించి భవిషత్తు దృష్టిలో పెట్టుకొని ఒకటికి పది రెట్లు పెట్టీ కొనుగోలు చేసి స్థిరపడ్డారు.నంద్యాలలో వ్యాపారాలకు పెట్టింది పేరు భైర్మల్ వీధి,గాంధీ చౌక్ ఆయా పాతాల సమీపాల్లో దుకాణాలు,ఇల్లు కొనుగోలు చేయడం తో స్థానిక వ్యాపారుల వ్యాపారాలు తగ్గుముఖం పట్టాయి.నంద్యాలలో ప్రస్తుతం మార్వాడీల కుటుంబాలు 500 పై మాటే అంటున్నారు.కొందరు ఓటు హక్కు కలిగివుండడంతో రాజకీయ నాయకులు కొందరు వారికి మద్దతు పలుకుతున్నారు.మార్వాడీలకు సేల్ ట్యాక్స్, తూనికలు కొలతలు అధికారులు భాగానే సహకరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.మార్వాడీలు వారు చేసే వ్యాపారాలకు అసోసియేషన్లు ఏర్పాటు చేసుకొని కొన్ని శాఖల అధికారులకు,రాజకీయ నాయకులకు ఏడాది కి ఒకసారి భారీ చీకటి ఒప్పందాలు కుదుర్చుకున్నారని తెలుస్తోంది.మరో వైపు కొన్ని మార్వాడి దుకాణాల్లో ప్రభుత్వం నిషేధించిన సిగరెట్లు,బీడీలు,గుట్టుగా విక్రయిస్తున్నట్టు సమాచారం.స్థానిక వ్యాపారుల దుకాణాల్లో సంబంధించిన అధికారులు దాడులు,తనికీలు చేస్తారు కానీ మార్వాడి దుకాణాల్లో తనిఖీలు,దాడులు చేసిన దాఖలాలు లేవు.అధికారులు మార్వాడీలపై ఎందుకు అంత ప్రేమో అర్థం కాని పరిస్థితి.మార్వాడి దుకాణాల్లో బిల్లులు లేకుండా వ్యాపారాలు చేసుకోవచ్చా.ప్రతి రోజు హైదరాబాద్ నుంచి ట్రాన్స్ పోర్టులో లక్షల్లో సరుకు వస్తుంది.వాటి బిల్లులు ఒక రకంగా ఉంటాయి,లోపల మాత్రం ఖరీదైన వస్తువులు ఉంటాయి.వాటిపై తనిఖీలు చేసే అధికారాలు అధికారులకు ఉండవా.ఒకటి మాత్రం వాస్తవం అన్ని వ్యాపారాల్లో వేలు పెట్టారు కానీ బంగారు వ్యాపారంలో వేలు పెట్టకపోవడం విశేషం.వ్యాపారులు కలిసికట్టుగా ఉన్నారు అనేదానికి నిదర్శనం ప్రొద్దుటూరు వ్యాపారస్తులు.ప్రొద్దుటూరులో ఒక్క మార్వాడి వ్యాపారాలు ఉండవు,కనీసం పానీపూరి బండి పెట్టడానికి కూడా అక్కడ వ్యాపారులు అనుమతించరు.ఈ నేపథ్యంలోనే నంద్యాలలో మొబైల్ వ్యాపారం ప్రారంభించడానికి ఒక మార్వాడి సిద్ధం కావడంతో నంద్యాలలో నీ 250 మొబైల్ దుకాణం యజమానులు ఆ మార్వాడి దుకాణం వద్దకు వెళ్లి గో బ్యాక్ అంటూ ఆందోళన చేశారు.నంద్యాలలో ఎవరైనా వ్యాపారాలు చేసుకోవచ్చు కదా అని మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు సమాధానం గా నంద్యాలలో పుట్టి పెరిగాము,మంచి చదువులు చదివినా ఉద్యోగాలు రాకపోవడంతో చిన్న,చిన్న వ్యాపారాలు చేస్తూ జీవనం గడుపుతున్నాం.మార్వాడీలు నాసిరకం వస్తువులు తెచ్చి విక్రయాలు చేయడం వల్ల ప్రజలు నాణ్యత చూసుకోకుండా తక్కువ ధరకు వస్తున్నాయని వారివద్దకు వెల్లటంవల్ల మా వ్యాపారాలు దెబ్బతింటున్నాయని,కావాలంటే మిమ్మల్ని గుమాస్తాలుగా పెట్టుకుంటామని చెప్పడం ఎంతవరకు సమంజసం అని ఆవేదన వ్యక్తం చేశారు.నంద్యాలలో ఈ సంఘటన జరగడంతో అన్ని రకాల వ్యాపారస్తులు ఆలోచనలో పడ్డారు.మార్వాడీల వల్లనే మాన్ వ్యాపారాలు దెబ్బతింటున్నాయని సరైన నిర్ణయం తీసుకోకపోతే రోడ్డున పడాల్సివస్తుందని అన్ని వ్యాపార వర్గాలు ఆలోచనలో పడ్డాయి.నంద్యాలలో అన్ని వ్యాపార అసోసియేషన్ నాయకులు ఆలోచించి భవిషత్తు ప్రాణిక ఏర్పాటుచేసేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్టు తెలుస్తోంది.స్థానిక వ్యాపారులు వర్సెస్ మార్వాడీలు ఏమి జరుగుతుందో వేచి చూద్దాం.

## శంకర్‌పల్లిలో 30 అడుగుల బిజెపి జెండాను ఆవిష్కరించిన చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి



**నమస్తే హైదరాబాద్ :** శంకర్‌పల్లి మున్సిపల్ కేంద్రంలో గురువారం 30 అడుగుల బీజేపీ జెండాను చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం సమక్షంలో రంగారెడ్డి జిల్లా పార్టీ కౌన్సిల్ సభ్యుడు వాసుదేవ్ కన్నా ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ రషీద్ ఖాన్, షబ్బీర్, ప్రకాష్ గౌడ్, అనంత చారి, బైర్ కమ్మరి శ్యామ్, రహీంతో పాటు 20 మంది కార్యకర్తలు పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారందరికీ ఎంపీ పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు కంచర్ల ప్రకాష్, ప్రభాకర్ రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ పరమేశ్వర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షురాలు లీలావతి బయానంద్, మునిసిపల్ అధ్యక్షుడు దయాకర్ రెడ్డి, మాజి ఎంపిపి నర్సింహ , రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, చేవెళ్ల అసెంబ్లీ మండల అద్యక్షులు, బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు. బిజేపి నాయకులు , కార్యకర్తలు పాల్గోన్నరు

## శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణ మహోత్సవం...

.స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో గురువారం సందర్భంగా శ్రీ వేంకటేశ్వర స్వామివారికి తిరుప్పావడ సేవ.
అంగరంగ వైభవంగా జరిగిన శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణ మహోత్సవం.



**నమస్తే హైదరాబాద్ :**
శ్రీ విశ్వవసు నామ సంవత్సరం ఉత్తరాయణం చైత్రమాసం శుక్ల పక్షం వసంత ఋతువు త్రయోదశి గురువారము ఏప్రిల్ 11 వ తేదీ
అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది.
సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు,ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువు తీరినట్టి గోపృష్ఠ దర్శనాన్ని చేయించడం జరిగింది.
5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు.
ఉదయం 6 గంటలకు అలంకార ప్రియుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి అర్చక స్వాములు మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య సుగంధ భరితమైన పుష్పమాలలతో తోమాల సేవను నయన మనోహరంగా నిర్వహించారు.
ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి వేయి నామాల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు.స్వర్ణ గిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో అష్టలక్ష్మి మండపంలో లోక కళ్యాణం కోసం అర్చక స్వాములు శ్రీ సుదర్శన నారసింహ హవనంను నిర్వహించారు.
కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణ గిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో సకల ప్రాణికోటికి ఆహార కొరత లేకుండా ఉండడం.స్వామివారికి జరిపే అన్నకూటోత్సవాన్నే తిరుప్పావడ అంటారు. ప్రతి గురువారం నైవేద్య సమయంలో తిరుప్పావడ జరుగుతుంది.అప్పుడు సుమారు 450 కిలోల అన్నప్రసాదాన్ని,లడ్డు,వడ,తదితర పిండివంటలను శ్రీవారికి నైవేద్యం చేస్తారు.వేదమంత్రోచ్ఛారణలతో అర్చించి కర్పూరమంగళ హారతులు సమర్పించారు
ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి నవరత్నఖచిత స్వర్ణాభరణాలతో,పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని అర్చక స్వాములు అంగరంగ వైభవంగా నిర్వహించారు.భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా తిలకించారు.
ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా ఈరోజు సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు.సాయంత్రం 6:30 కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారుతిరువీధి ఉత్సవ సేవ అనంతరం స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదిప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు.అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు.భక్తులు శ్రీవారిని నయనానందకరంగా దర్శించుకున్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

సిరిసిల్ల పట్టణంలోని 13,15,27 వార్డుల్లో గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజ్యాం గ పరిరక్షణ పాదయాత్రలు నిర్వహించారు. వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ జెండాలను ఏఐసీసీ కోఆర్డినేటర్ ఆవేజ్ ఆవిష్కరించారు. సిరిసిల్ల పట్టణం పాత బస్టాండ్ సమీపంలోని తెలంగాణ అమరవీరుల స్థూపానికి నాయకులు పూలతో నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఏఐసీసీ కో ఆర్డినేటర్ ఆవేజ్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, ప్రధాన కార్యదర్శి మ్యాన ప్రసాద్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు, మహిళ జిల్లా అధ్యక్షురాలు కాముని వనిత, ప్రధాన కార్యదర్శి కోడం అరుణ, పీసీసీ మాజీ కార్యదర్శి గడ్డం నర్సయ్య, మాజీ కౌన్సిలర్ ఆకునూరి విజయనిర్మల బాలరాజు, వెంగళ లక్ష్మినర్సయ్య, కత్తెర దేవదాస్, సిరిసిల్ల అర్బన్ బ్యాంక్ మాజీ వైస్‌చైర్మన్ నీలి రవీందర్, మాజీ డైరెక్టర్ నేరెళ్ళ శ్రీకాంత్‌గౌడ్, నాయకులు వైద్య శివప్రసాద్, కోడం శ్రీనివాస్, అన్నల్‌దాస్ భాను, కల్లూరి చందన, బూర్ల యాదగిరి, రాపెల్లి కళ్యాణ్, నక్క నర్సయ్య, రషీద్, కె రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ స్కూల్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

రాజన్న సిరిసి ల్ల జిల్లాలో ఈనెల 20 నుంచి నిర్వహించనున్న ఇంటర్, పదవ తరగతి ఓపెన్ స్కూల్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాల ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఇంటర్, పదవ తరగతి ఓపెన్ స్కూల్ పరీక్షల నిర్వహణపై వివిధ శాఖల అధికారుల తో గురువారం సమన్వయ కమిటీతో సమావేశం నిర్వహించా రు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రశ్న పత్రాలను, కేంద్రాలకు తరలించే సమయంలో పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ఇతరులు ఎవరూ కూడా పరీక్షా కేంద్రాల్లో ఉండరాదని, గుర్తింపు పొందిన వారిని తప్ప ఎవరినీ కేంద్రాలకు అనుమతించరాదని ఆదేశించారు. ఇంటర్ పరీక్షల కోసం జిల్లాలో 4 సెంటర్లు (సిరిసిల్ల 2, వేములవాడ 2) ఏర్పా టు చేస్తున్నామని, 995 మంది అభ్యర్థులు, 10వ తరగతి ఓపెన్ స్కూల్ పరీక్షల కోసం ఒక సెంటర్ సిరిసిల్లలో ఏర్పాటు చేస్తున్నామ న్నారు. 264 మంది అభ్యర్థులు పరీక్షలు రాస్తున్నారన్నారు. వేసవి దృష్ట్యా వైద్య శాఖ అధికారులు పరీక్షా కేంద్రాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు.

# పెంచిన పెట్రో ఉత్పత్తుల ధరలను నిరసిస్తూ గజ్వేల్ లో యూత్ కాంగ్రెస్ ర్యాలీ

## ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దగ్ధం





**నమస్తే హైదరాబాద్ :**
పెంచిన పెట్రో ఉత్పత్తుల ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంక్షారెడ్డి ఆధ్వర్యంలో గురువారం గజ్వేల్ లో కాంగ్రెస్ పార్టీ ర్యాలీ నిర్వహించింది. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు దగ్ధం చేయగా, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు తుంకుంట నర్సారెడ్డి, గజ్వేల్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ పెంచిన పెట్రోలు, డీజిల్ ఉత్పత్తుల ధరలతో సామాన్యుడి బ్రతుకు మరింత దుర్భరంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఓవైపు ప్రజలకు మంచి చేస్తున్నట్లు బిల్డప్ ఇస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ, మరి పెట్రో ఉత్పత్తుల ధరలు పెంచడంలో అంతర్యమేమిటని నిలదీశారు. కేంద్రంలో బిజెపి అధికారం చేపట్టిన నాటి నుండి ఇప్పటి వరకు 30 సార్లకు పైగా వాటి ధరలు పెంచగా, పేదల నడ్డి విరచడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని విమర్శించారు. ముఖ్యంగా కార్పొరేట్ వ్యవస్థ కొమ్ముకాస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ పేదల జీవితాలను ఆగమ్య గోచరంగా మార్చినట్లు ఆరోపించారు. అయితే పెంచిన పెట్రో ఉత్పత్తుల ధరలను తగ్గించే వరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతూనే ఉంటామని వివరించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్, సందీప్ రెడ్డి, కిష్టాగౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొనగారి రాజు, కార్యదర్శి రాముల గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అజహర్, సాయి కుమార్, నేతలు సమీర్, రమేష్ గౌడ్, ఊడెం శ్రీనివాస్ రెడ్డి, నేత నాగరాజు, సురేష్, చెప్పాల శేఖర్, దప్పు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతిబా పూలే జయంతి ఏర్పాట్లను పరిశీలించిన కమీషనర్

## ఆలేరు సామాజిక ఉద్యమ నాయకులు, సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకల ఘనంగా నిర్వహించాలిన్ మున్సిపల్ కమిషనర్,



**నమస్తే హైదరాబాద్ :** బిసి సంక్షేమ అధికారులను ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు. గురువారం భువనగిరి జిల్లా కేంద్రంలోని మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహం వద్ద జయంతి వేడుకల ఏర్పాట్లను ఉత్సవ కమిటీ సభ్యులు , మున్సిపల్ చాలా రెడ్డికమిషనర్, బీసీ సంక్షేమ అధికారి తో కలిసి పరిశీలించారు.

భువనగిరి మున్సిపల్ కమిషనర్ రామలింగం, బీసీ సంక్షేమాధికారి యాదయ్య, మహాత్మా జ్యోతిబా పూలే జయంతి ఉత్సవాల కమిటీ సభ్యులు కొడారి వెంకటేష్ లు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల నాయకుని జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలన్నారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని, జయంతి వేడుకలు విజయవంతం చేయాలని కోరారు.కార్యక్రమంలో మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రదీప్ రెడ్డి, బిసి నాయకులు చిన్నగారి కృష్ణ, తాడూరి అంజయ్య తదితరులు పాల్గొన్నారు

# నేడు 11-10- 2025 జరగవలసిన డిగ్రీ పరీక్షలు బహిష్కరణ

## ప్రైవేట్ డిగ్రీ పీజీ కళాశాలల అసోసియేషన్ మహాత్మా గాంధీ యూనివర్సిటీ అసోసియేషన్ ఫైనాన్స్ సెక్రటరీ దరిపల్లి ప్రవీణ్ కుమార్




**నమస్తే హైదరాబాద్ :**
తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ డిగ్రీ పీజీ కళాశాలల అసోసియేషన్ ప్రెసిడెంట్ సూర్యనారాయణ రెడ్డి పిలుపుమేరకు గత నాలుగు సంవత్సరములుగా ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను విడుదల చేయకపోవడం వలన 2వ తారీకు నుండి 9వ తారీకు వరకు జరగవలసిన డిగ్రీ ప్రాక్టికల్ పరీక్షలను బహిష్కరించిన విషయం తెలిసినదే. అయినప్పటికీ నేటి వరకు కూడా ఫీజు రీయంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్లను విడుదల చేయకపోవడం వలన ప్రైవేట్ డిగ్రీ పీజీ కళాశాలల అసోసియేషన్ సభ్యులు వైస్ ఛాన్సలర్ కు వినతి పత్రం ఇచ్చినారు. తీయరి పరీక్షలను ఫీజు రీయింబర్స్మెంట్ వచ్చేవరకు నడపలేము అని భవనాల అద్దె చెల్లించే పరిస్థితి లేదని భవన యజమానులు కళాశాలలకు అద్దె చెల్లించలేదని తాళాలు వేసుకుంటున్నారు. ఇప్పుడున్న ఈ సంక్లిష్ట పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని ఫీజు రియంబర్స్మెంట్ వచ్చేవరకు కళాశాలలో నడపలేమని అన్నారు. 11-04-2025 న జరగవలసిన డిగ్రీ థియరీ పరీక్షలు బహిష్కరిస్తున్నామని మహాత్మా గాంధీ యూనివర్సిటి పరిధిలో జరగవలసిన 1వ 3వ 5వ సప్లమెంటరీ పరీక్షలు మరియు 2వ 4వ 6వ రెగ్యులర్ పరీక్షలను మహాత్మా గాంధీ యూనివర్సిటీ అసోసియేషన్ ఫైనాన్స్ సెక్రటరీ దరిపల్లి ప్రవీణ్ కుమార్ తెలియజేసినారు.

# మార్కుల వేవి వద్దు... గ్రేడింగ్ ముద్దు

## డి ఈ ఓ కు మెమోరండం అందజేత

## బి స్మార్ట్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డా.జలందర్ రెడ్డి

**నమస్తే హైదరాబాద్ :**
పదవ తరగతి ఫలితాలను పాత పద్ధతి, గ్రేడింగ్ విధానం లో విడుదల చేయాలని తెలంగాణ బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డా. పగిడాల జలందర్ రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.గురువారం రోజున రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు డిఈఓ కు మెమోరెండం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ పగిడాల జలంధర్ రెడ్డి మాట్లాడుతూ గ్రేడింగ్ పద్ధతిని ఎత్తివేసి మార్కులు ఇవ్వడం వల్ల కార్పొరేట్ స్కూల్స్ కు లబ్ధి చేకూరుతుందని అన్నారు. విద్యార్థులు ఇప్పటివరకు గత సంవత్సరం గ్రేడింగ్ పద్ధతిని అనుసరించి అదేవిదంగా చదవడం జరిగింది, విద్య సంవత్సరం మొదటి నుండి గ్రేడింగ్ పద్ధతిలో చదివిన విద్యార్థులు ఆకస్మాతుగా మార్కుల విధానంగా మార్చడం శోచనీయం,
గ్రేడింగ్ పద్ధతిలో 90 పైన మార్కులు వచ్చిన విదర్థులందరికి ఒకే గ్రేడింగ్ ఇవ్వడం వల్ల నిరూత్సహం చెందకుండా ఉంటారు. ఒకే జీపీఏ గా చూపించే వారిని ఇప్పుడు మార్కుల రూపంలో వేస్తే విద్యార్థులు మానసిక ఆందోళన చెందుతారు. రాష్ట్ర లో బడ్జెట్ స్కూల్స్ ఎక్కువగా ఉన్నందున మా విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకోవాలన్నారు. ప్రభుత్వం తీసుకువచ్చిన జీవోను వెంటనే రద్దుచేసి పాత పద్ధతిలోని గ్రేడింగ్ రూపంలో ఫలితాలను వెల్లడించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా బీస్మార్ట్ సభ్యులు మిర్యాల దుర్గాప్రసాద్, బట్టి రెడ్డి రవీందర్ రెడ్డి, తోటకూరి యాదయ్య, నోముల బస్వా రెడ్డి, సింగిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# సత్యసాయి సేవా సమితి సేవలు సద్వినియోగం చేసుకోవాలి

## సి. ఎచ్. మురళీ కృష్ణ డిపో మేనేజర్

**నమస్తే హైదరాబాద్ :**
ఆచరించాల్సిన వేసవి కాలంలో ప్రయాణికుల దాహార్తిని తీర్చటానికి భువనగిరి బస్ స్టేషన్ నందు శ్రీ సత్యసాయి సేవా సమితి వారి ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన చలివేంద్రంను సద్వినియోగం చేసుకోవాలని యాదగిరిగుట్ట డిపో మేనేజర్ సి. ఎచ్ మురళీ కృష్ణ అన్నారు. గురువారం భువనగిరి జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్ స్టేషన్ లో చలివేంద్రంను ప్రారంభించి ఆయన మాట్లాడారు.ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి సేవా సమితి యాదాద్రి భువనగిరి జిల్లా ఆద్యాత్మిక కన్వీనర్ సోమ సీతా రాములు, భువనగిరి కన్వీనర్ సోమ కృష్ణమూర్తి, రచమల్ల వినోద్, ప్రవీణ్ గౌడ్, రాంచందర్, పెంట బాలరాజు,సోమ సరస్వతి, రాచమల్ల భాగ్యలక్ష్మి, అసిస్టెంట్ మేనేజర్ ప్రవీణ్, గురువారం మజ్జిగ దాత నల్ల మాధురి దిలీప్ దంపతులు మరియు



సత్యసాయి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు

# కొనుగోళ్లు ప్రారంభమయ్యేది ఎప్పుడో.?

భువనగిరి మం డలంలో వరి కోతలు ప్రారంభమై దాదాపు 10 రోజులు కావస్తున్నా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో అన్నదాతలు ధాన్యం కుప్పల వద్ద రాత్రింబవళ్లు పడిగాపులు కాస్తూ తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవ డంతో రైతులు నేరుగా మిల్లర్లకు, దళారులకు తక్కువ ధరకే విక్రయిన్నారు. భువనగిరి మండలం తుక్కాపురంలో దాదాపు 50కుప్పలు కొనుగోలు కేంద్రానికి రైతులు తన ధాన్యాన్ని తరలించారు. మండలంలోని బొల్లేపల్లి, నందనం, అనాజీపురం, హుస్సేనాబాద్, వీరవెల్లి గ్రామాల్లో కూడా ధాన్యం రాసులు పేరుకుపోతున్నాయి. కొంత మంది రైతులు ఉదయం వేళల్లో తమ ధాన్యాన్ని ఆయా కేంద్రాల్లో ఆరబోస్తూ రాత్రి వేళల్లో కుప్పలుగా పోసి కవర్లు కప్పి వెళుతున్నారు. మండలంలో వ్యవసాయ బావులు, బోర్ల కింద 21,650 ఎకరాల్లో వరిసాగు చేసుకోగా దాదాపు 4లక్షల 20వేల 500 క్వింటాళ్లు వరి ధాన్యం దిగుబడి వస్తుందని వ్యవసాయ అధికారులు ప్రాథ మికంగా అంచనా వేశారు. గత సీజనలో మండలంలో 10 ఐకేపీలు, 9 పీఏసీఎస్‌ల ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుంచి ధాన్యం కొనుగోళ్లు చేపట్టారు. ప్రస్తుతం భువనగిరి మండల వ్యాప్తంగా గత మాదిరిగానే 10 ఐకేపీ , 10 పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నప్పటికీ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు. అయితే ఆకాశంలో మబ్బులు కమ్ముకోవడం, అకాల వర్షాలు పడుతుండడంతో రైతులు ?ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ధాన్యాన్ని సేకరించాలని రైతు సంఘాల ప్రతినిధులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలి

గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రానికి వారం రోజుల క్రితం ధాన్యాన్ని తీసుకువచ్చి ఆరబోశాను. ఇప్పటికే ఆకాశంలో మబ్బులు కమ్ముకుని ఉండడం, నాలుగు రోజుల క్రితం వర్షం కురవడం, గురువారం సాయంత్రం కూడా వర్షం పడుతుండడంతో ఆరబోసిన ధాన్యాన్ని కుప్పలుగా చేసి తడవకుండా కవర్లు కప్పి, భద్రపరిచాం. అధికారులు స్పందించి సత్వరమే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి.
-పడమటి లావణ్య, రైతు తుక్కాపురం

కొనుగోళ్లు ప్రారంభిస్తాం

మండలంలోని తుక్కాపురం కొనుగోలు కేంద్రానికి దాదాపు 10వేల బస్తాల ధాన్యం రైతులు తీసుకువచ్చి కల్లంలో ఆరబోసుకుంటున్నారు. అయితే తమ పీఏసీఎసకు సంబంధించి రైస్ మిల్లు కేటాయింపు జరగలేదు. ఈ విషయం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకవెళ్లి కొనుగోలు ప్రారంభించే విధంగా కృషి చేస్తాం.

# సినిమా



## యాంకర్ సుమ ఆ సినిమాలో హీరోయిన్ గా నటించిందా..!!

బుల్లితెర పై తిరుగులేకుండా రాణిస్తున్నారు సుమ కనకాల. తనదైన యాంకరింగ్ తో ఎన్నో టీవీషోలను విజయవంతంగా నడిపిస్తున్నారు సుమ. మాతృబాష తెలుగు కాకపోయినప్పటికీ అనర్గళంగా తెలుగులో మాట్లాడుతూ ఆకట్టుకుంటున్నారు సుమ. సినిమా ప్రీరిలీజ్ ఈవెంట్ అయినా.. టీవీ టాక్ షోలైనా.. గేమ్ షోలైనా.. తనదైన మాట తీరుతో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు సుమ. స్టార్ హీరోలు సైతం సుమకు ఫ్యాన్స్ గా మారిపోయారు. అంతలా ఆమె చలాకీగా తెలుగులో మాట్లాడుతూ.. యాంకరింగ్ చేస్తూ అలరిస్తున్నారు. ఇక సుమ పలు సీరియల్స్ తో పాటు సినిమాల్లోనూ నటించారు. ఆ తర్వాత యాంకరింగ్ లో దూసుకుపోతున్నారు. సుమ కెరీర్ బినింగ్ లో పలు సీరియల్స్ లో నటించారు. వేయిపడగలు అనే సీరియల్ తో పరిచయం అయ్యారు సుమ. ఈ సీరియల్ లో లీడ్ రోల్ లో కనిపించారు సుమ. ఆతర్వాత మేఘమాల సీరియల్ లో నటిస్తున్న సమయంలోనే రాజీవ్ కానుకలతో ప్రేమలో పడ్డారు. 2006లో 'అవాక్కయ్యారా%ా%'అనే ప్రోగ్రాంతో యాంకరింగ్ కెరీర్ మొదలు పెట్టరు సుమ. అంతకు ముందు సినిమాల్లోనూనటించారు సుమ నటించిన తొలి సినిమా ఏదో తెలుసా..? సుమ హీరోయిన్ గా నటించిన తొలి సినిమా కళ్యాణ ప్రాప్తిరస్తు. దాసరి నారా యణరావు దర్శకత్వంలో కళ్యాణ ప్రాప్తిరస్తు సినిమాలో మెయిన్ హీరోయిన్ గా నటించారు సుమ. ఆ తర్వాత మలయాళంలో కూడా రెండు సినిమాల్లో హీరోయిన్ గా చేశారు సుమ.

అయితే యాంకరింగ్ లోకి వచ్చిన తర్వాత సినిమాల పైన అంత మక్కువ చూపలేదు సుమ. పలు సినిమాల్లో చిన్న చిన్న పాత్రల్లో నటించినప్పటికీ ఆమె ఎక్కువగా యాంకరింగ్ పైనే దృష్టి పెట్టారు. మొన్నామధ్య జయమ్మ పంచాయితీ అనే సినిమాలో నటించారు సుమ. ఈ సినిమా ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకోలేక పోయింది. ప్రస్తుతం సుమ యాంకర్ గా రాణిస్తున్నారు. ఆమె కుమారుడు రోషన్ హీరోగా మారి సినిమాలు చేస్తున్నాడు. ఆ మధ్య బబుల్గమ్ సినిమా చేశారు. ఇక ఇప్పుడు మోగ్లీ అనే సినిమాతో రాబోతున్నారు.



# వేగంగా భోజనం తినేవారికి అలర్ట్..



నేటి ఆధునిక జీవనశైలి మన అలవాట్లను పూర్తిగా మార్చేశాయి. ఎంతగా అంటే మన ఆరోగ్యాన్ని కూడా పూర్తిగా మార్చేసింది. ఆరోగ్యం విషయంలో మన పెద్దలు చెప్పిన నియమాలను మనం పాటించాలి. మనం వానిని మన భవిష్యత్ తరాలకు నేర్పించాలి. ముఖ్యంగా ప్రతి ఇంట్లో మన పెద్దలు ఆహారం గురించి ఎప్పుడూ కొన్ని నియామాలు చెబుతుంటారు. అది మనపై చూపే ప్రభావాల గురించి కూడా తరచూ హెచ్చరిస్తుంటారు. మన ఆరోగ్యానికి, దీర్ఘాయువుకు ఆహారపు అలవాట్లు చాలా ముఖ్యమైనవి. ఆహారం తీసుకునేటప్పుడు పాటించాల్సిన నియమాలు ఏమిటో తెలిస్తే.. అస్తవ్యస్తమైన మన జీవనశైలి కారణంగా ఎంత పెద్ద చిక్కుల్లో చిక్కుకున్నామో తెలుస్తుంది. వీటిని తెలుసుకోవాలంటే మన ఇళ్లలోని పెద్ద వాళ్లను ఓల్డేజ్ హోమ్కు తరలించకుండా ఇంట్లోనే ఉంచుకోవాలి. వేరు కాపురాలకు బదులు ఉమ్మడి కుటుంబాలను కొనసాగించాలి. ఇంట్లో పెద్దోళ్లు ఉంటే ఇలాంటి చిన్న చిన్న సమస్యలు ప్రాణాంతకంగా మార్చుకోకుండా ఎప్పటికప్పుడు హెచ్చరిస్తుంటారు.అందుకే ఆరోగ్యం, ఆచారాలు, నమ్మకాలు, జీవనశైలి విషయంలో పెద్దల సలహా ఉత్తమమైనది. సరైన అలవాట్లు లేకపోతే చిన్న వయసులోనే గుండెపోటు, ఊబకాయం వంటి అనేక ఇతర ఆరోగ్య సమస్యలు వస్తుంటాయి. ఆహార అలవాట్లే మన సోమరితనానికి కూడా మూలకారణం. నేటి బిజీ షెడ్యూల్లో ప్రతిదీ హడావిడిగా మారిపోయింది. దీంతో ఉరుకులు పరుగులు తీస్తూ వేగంగా భోజనం తినేసి మమా అనిపించేస్తుంటాం. ముఖ్యంగా ఆహారం విషయానికి వస్తే పెద్దలు దీనిని పూర్తిగా వ్యతిరేకిస్తారు. ఇది సరైన పద్ధతి కాదని వారు చెబుతారు. ఎందుకంటే ఆహారం ఆరోగ్యానికి, మనసుకు సంబంధించినది. అందుకే మన ఆలోచనలు మన ఆహారంతో సరిపోలుతాయి. ఇలా వేగంగా భోజనం తినడం వల్ల ఆహారం వృధా అవుతుంది. అలాంటి ఆహారం కడుపులో జీర్ణం కాదు. హిందూ మతంలో ఆహారాన్ని బ్రహ్మ అని అంటారు. మనం అలాంటి ఆచారాన్ని అనుసరిస్తే, అది మనకు శాపంగా మారుతుంది. అన్నపూర్ణ దేవిని అవమానించినట్లే అవుతుందని పెద్దలు అంటారు. హిందూ మతంలో ఆహారాన్ని తయారుచేసే ప్రక్రియ కూడా పూజ లాంటిది. కాబట్టి ఆహారాన్ని స్వచ్ఛమైన మనస్సుతో, మంచి భావాలతో తీసుకోవాలి. ఆహారం వేగంగా తినడం మంచిది కాదు. ఇది అనారోగ్యానికి దారి తీస్తుంది. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం.. వేగంగా తినడం ఆరోగ్యానికి హానికరం. ఇది జీర్ణం కావడానికి అధికా సమయం తీసుకుంటుంది. అక్కడి నుంచి ఒక్కొక్క సమస్య ప్రారంభమవుతుంది. చివరికి ఆస్పత్రిపాలవడం, లక్షల డబ్బు ఖర్చు చేయడం వరకు దారి తీస్తుంది.

# ఎండలతో ఎలక్ట్రిక్ సైకిళ్లకు ప్రమాదమా..?



వేసవిలో విపరీతంగా కాసే ఎండలు ఎలక్ట్రిక్ సైకిల్ పై విపరీతమైన ప్రభావం చూపుతాయి. ముఖ్యంగా వీటి బ్యాటరీలు చాలా సున్నితంగా ఉంటాయి. ఎండకు అవి పాడైపోయే ప్రమాదం ఉంది. బయట వేడిగా ఉన్నప్పుడు బ్యాటరీ ఎక్కువ ఒత్తిడికి గురవుతుంది. కాబట్టి ఎండ నుంచి ఎలక్ట్రిక్ సైకిల్ దూరంగా ఉంచాలి. బయట రైడింగ్ చేస్తున్నప్పుడు ఆపాల్సి వస్తే చెట్టు నీడన పార్క్ చేయాలి. పగటపూట చల్లగా ఉన్న సమయంలో, లేదా రాత్రి సమయంలోనే బ్యాటరీని చార్జింగ్ చేయాలి. బ్యాటరీ తయారుదారు చేసిన సిఫారసులను అనుసరించండి. ఎండ సమయంలో ప్రయాణం చేస్తే టైర్లపై కూడా ఎక్కువ ప్రభావం పడుతుంది. ఈ సమస్య పరిష్కారానికి కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. నమ్మకమైన టైర్ ప్రెజర్ గేజ్ తో మీ టైర్ ప్రెజర్ ను తరచూ కొలవాలి. వేసవిలో ఎక్కువ సేపు ప్రయాణించడం వల్ల టైర్లు త్వరగా అరిగిపోతాయి.వేసవి కాలంలో బ్రేక్ ల విషయంలో కూడా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఎండ ఎక్కువ ఉన్నప్పుడు వాటి పనితీరులో తేడాలొస్తాయి. వేడి కారణంగా బ్రేక్ ప్యాడ్లు త్వరగా అరిగిపోతాయి. మీ సైకిల్ ను సమర్థంగా ఆపగల సామర్థ్యం తగ్గిపోతుంది. కాబట్టి ప్యాడ్లు, డిస్క్లను తరచూ తనిఖీ చేయాలి. అవి సన్నబడిపోతుంటే వెంటనే మార్చాలి. ఎలక్ట్రిక్ సైకిల్ కు మోటారు చాలా ముఖ్యమైనది. ఎండల సమయంలో దీనిపై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి. మోటారు వేడెక్కితే అనేక అనర్థాలు కలుగుతాయి. సామర్థ్యం తగ్గిపోవడంతో పాటు శాశ్వత నష్టం కలిగించే ప్రమాదం ఉంది. దీనితో పాటు సైకిల్ విద్యుత్ వ్యవస్థ చాలా కీలకం. తీవ్రమైన వేడి దీని పనితీరును దెబ్బతీస్తుంది. కాబట్టి వైర్లను తరచూ గుర్తించి మరమ్మతులు చేయాలి. సైకిల్ ఫ్రేమ్, ఇతర భాగాలు కూడా ఎండల ప్రభావానికి గురవుతాయి. ఎండ కారణంగా ఫ్రేమ్ పై కోటింగ్ బాగుండాలంటే ప్రత్యేకంగా రూపొందించిన క్లీనింగ్ ఉత్పత్తులను వినియోగించాలి. సైకిల్ ను నీడ ఉన్న ప్రాంతాల్లో మాత్రమే పార్కింగ్ చేయాలి. వేడి గాలుల నుంచి రక్షణకు దానిపై కవర్ కప్పాలి. తెల్లవారుజామున, సాయంత్రం సమయంలో రైడింగ్ చేయాలి. దీనివల్ల మీకు, మీ వాహనానికి ఉపయోగంగా ఉంటుంది.

# మిచెల్ స్టార్క్ బౌలింగ్ ని చీల్చి చెండాడిన ఫిల్ సాల్ట్!




రాయల్ చాలెంజర్స్ బెంగళూరు %జం% ఢిల్లీ క్యాపిటల్స్ మ్యా ఆర్సీబీ ఓపెనర్ల విల్ సాల్ట్ రెచ్చిపోయి బ్యాటింగ్ చేశాడు. రాయల్ చాలెంజర్స్ బెంగళూరు తరఫున ఫిల్ సాల్ట్ విరాట్ కోహ్లీ ఇన్నింగ్స్ ప్రారంభించారు. ఈ మ్యాచ్లో విరాట్ కోహ్లీ తన టీ20 కెరీర్లో 100 అర్ధశతకాలు కొట్టిన మొదటి భారత బ్యాటర్ కావాలనే లక్ష్యంతో బరిలోకి దిగాడు. ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ అక్షర్ పటేల్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్నారు.మిచెల్ స్టార్క్పై విరుచుకుపడ్డ ఫిల్ సాల్ట్

ఫిల్ సాల్ట్ మిచెల్ స్టార్క్ వేసిన ఓవర్లో మూడు బౌండరీలు, రెండు సిక్సర్లు బాది అతడిపై మొత్తం 30 పరుగులు రాబట్టాడు. అదే ఓవర్లో విరాట్ కోహ్లీ కూడా ఒక బౌండరీ బాది అద్భుతంగా ఆడాడు. ఈ విజృంభణతో %=జదీ% కేవలం 3 ఓవర్లలోనే 50 పరుగుల మార్క్ను దాటేసింది. ఈ సీజన్లో అత్యంత వేగంగా 50 పరుగులు చేసిన జట్టుగా %=జదీ% రికార్డు నెలకొల్పింది.మూడో ఓవర్ను మిచెల్ స్టార్క్ బౌలింగ్ చేయంగా మొదటి బంతిని మధ్య, లెగ్ స్టంప్ వైపు వేసాడు.. ఫిల్ సాల్ట్ ఆ బంతిని బౌలర్ తలపైనే బాదుతూ భారీ సిక్స్ కొట్టాడు. రెండో బంతిని పాయింట్ మీదుగా బౌండరీగా, మూడో బంతిని మిడ్-ఆన్ దాటి బౌండరీగా మారుస్తూ తన ఆటను కొనసాగించాడు. నాల్గో బంతికి సరైన కనెక్షన్ రాకపోయినా, మిడ్-ఆన్ ఫీల్డర్ను తప్పించి బంతి బౌండరీ దాటి వెళ్లింది. అంతేకాదు, అది నో బాల్ కూడా! తర్వాతి బంతిని స్టార్క్ బ్యాక్ ఆఫ్ లెంగ్త్గా వేయగా, సాల్ట్ పుల్ చేయగా టాప్ ఎడ్జ్ లభించి వికెట్కీపర్ తల మీదుగా వెళ్లి మరో సిక్స్ గా మలిచాడు. ఐదో బంతికి లెగ్ బైతో రన్ తీసుకున్నాడు. ఆఖరి బంతి విరాట్ కోహ్లీ హిప్స్కు తాకి బౌండరీ వెళ్లింది. దీంతో ఫిల్ సాల్ట్ 14 బంతుల్లో 36 పరుగులు చేసి అదరగొట్టాడు. ఇక అంతకముందు అక్షర్ పటేల్ రెండో ఓవర్ వేయగా, విరాట్ కోహ్లీ మొదటి బంతిని షార్ట్ తర్డ్ మాన్ మీదుగా బాదడంతో బౌండరీగా వచ్చింది. మూడో బంతికి సింగిల్ తీసి సాల్ట్కు స్ట్రైక్ ఇచ్చాడు. సాల్ట్ నాలుగో బంతిని డీప్ మిడ్వికెట్ మీదుగా భారీ సిక్స్ కొట్టాడు. ఐదో బంతిని ఎక్స్ట్రా కవర్ మీదుగా పవర్గా బాదడంతో మరో బౌండరీ వచ్చింది.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..